జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం


Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :78 పేజీలు 8 వెల : 5 శనివారం 06 డిసెంబర్ 2025









హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో విచారణ




## జగన్ హయాంలో విద్యా వ్యవస్థను

# అస్తవ్యస్తం

- వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ
- షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టాం
- లోకేశ్ ఏరికోరి విద్యాశాఖ తీసుకున్నాడు
- బామిని పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో చంద్రబాబు

ఉపాధ్యాయులు అందరికీ.. ప్రపంచ స్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురి చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను గౌరవించడమే ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించటంతో పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు సీఎం చంద్రబాబు. కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకువస్తే రాష్ట్రంలో స్వర్ణద్రా నినాదంతో ముందుకెళ్తున్నామని తెలిపారు.

2లో..



# భారత్,రష్యాల శాంతిమార్గం

- భారత్ ఎల్లప్పుడూ శాంతిపక్షమే
- దైత్యంతోనే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాల పరిష్కారం
- పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ

- భారత్‌తో బంధం మరింత బలోపేతం
- భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం
- ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం
- అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు
- సొంత కరెన్సీలతో వ్యాపారానికి చేరువగా ఉన్నాం
- అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలసి నడుస్తాం
- ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ సూచనలు స్వాగతిస్తున్నాం
- మోడీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్

2లో..

భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ ..

## రంగంలోకి దిగిన కేంద్రప్రభుత్వం




2లో..

- ఇండిగో సంక్షోభంపై దర్యాప్తునకు ఆదేశం
- సర్వీసుల పునరుద్ధరణకు తక్షణ చర్యలు
- కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు



హిందువుల మనోభావాలు

# దెబ్బతీసిన జగన్

- పరకామణి చోరీపై చులకనగా మాట్లాడుతావా
- వెంటనే క్షమాపణలు చెప్పాలన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

పరకామణి చోరీ కేసు విషయంలో అహకారంతో జగన్ మాట్లాడిన తీరును హిందూ సమాజం క్షమించదని వార్నింగ్ ఇచ్చారు. టీటీడీ హుండీ చోరీ చేస్తే తప్పేంటని అంటావా...? అని ఫైర్ అయ్యారు. పవిత్రమైన శ్రీవారి హుండీలో చేయి పెట్టినా తప్ప లేదన్నట్లుగా మాట్లాడుతావా...? అని మండిపడ్డారు.

2లో..




# గురువును దైవంగా భావించే సంస్కృతి మనది

- మనపై ఉపాధ్యాయుల ప్రభావమే ఎక్కువ
- చదువుకు మాడియం అడ్డంకి కాదు
- చిలకలూరిపేట పేరెంట్స్ మీట్‌లో పవన్ కళ్యాణ్

2లో..

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం



2లో..

- అర్బన్ ఏరియాల్లో కూడా బహుళ అంతస్థుల నివాసాలు
- హిల్ట్ పాలసీపై కెటిఆర్‌వి అర్థం లేని విమర్శలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గగత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సాయి ఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యత



2లో..

- బిసి రిజర్వేషన్లతో మోసం వల్లే అతను ఆత్మహత్య
- అతని కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు డిమాండ్

# భారత్,రష్యాల శాంతిమార్గం



న్యూఢిలీ: టెర్రరిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి
నడుస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది. అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాం. భారత్–రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరంతరంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్– రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ.. ఆ దేశాభివృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతేడాది భారత్–రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి.. రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకారాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారని.. భారత్– యురేషియా ఆర్థిక సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్–రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులు తున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు.
మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్– రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

# జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం



పార్వతీపురం: చదువులో వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం చేశారని.. ఆ పరిస్థితిని తమ ప్రభుత్వంలో చక్కదిద్దామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో స్పష్టమైన విధానంతో ముందుకెళు తున్నామని వివరించారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చదివారని.. రాష్ట్రంలోని విద్యార్థులను కూడా అదే స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. లోకేశ్ కోసం తాను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదని చెప్పుకొచ్చారు. ఏపీ విద్యశాఖలో నూతన ఒరవడి సృష్టిస్తానని లోకేశ్ అన్నారని.. ఈ విషయంలో తాను ఆశీర్వదించానని పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్‌ను శుక్రవారం నిర్వహించారు. మన్యం జిల్లా బామినిలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. తమ ప్రభుత్వంలో అత్యాధునిక విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఆ దిశగా ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలు పెంపొందించ డానికి విదేశాల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. వారి ద్వారా దశల వారిగా.. ఉపాధ్యాయులు అందరికీ.. ప్రపంచ స్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురి చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను గౌరవించడమే ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించటంతో పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు సీఎం చంద్రబాబు. కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకువస్తే రాష్ట్రంలో స్వర్ణాంధ్రా నినాదంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో పిల్లలు, ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి, ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుతారని తాను ఆశిస్తున్నానని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో వినూత్నమైన మార్పులు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ముస్తాబు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తీసుకువచ్చారని కొనియాడారు. ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని పాఠశాలలు, కళాశాలల్లో తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రస్తుతం వినూత్నమైన ఆలోచనలతో ముందుకెళ్తున్నారని.. నూతన ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని ప్రశంసించారు. ఈ ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమ్మిట్ నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలు అంటే తనకు చాలా ఇష్టమని.. అందుకే సీఎం చంద్రబాబును అడిగి విద్యాశాఖను తీసుకున్నానని ప్రస్తావించారు. తనకు పేరెంట్స్ మీటింగ్స్ అంటే చాలా భయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రకేసరి విద్యార్థి దశను ప్రస్తావించారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా రచయిత కారా మాస్టరు (కాళీపట్నం రామారావు) సేవలను కొనియాడారు. తాను చదువుకున్నప్పుడు ఎప్పుడూ తన తల్లిదండ్రులు పేరెంట్స్ మీటింగ్‌కు రాలేదని చెప్పుకొచ్చారు. పిల్లలు, తల్లిదండ్రుల త్యాగాలను మరవకూడదని సూచించారు. తల్లి ప్రేమ, తండ్రి త్యాగం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. తల్లికి చెప్పలేని ఏ పని కూడా చేయకూడదని సూచించారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. పాఠ్యపుస్తకాల్లోనూ.. కవర్ పేజీల్లో ఎక్కడ కూడా మహిళలు ఇంటి పని చేస్తున్న చిత్రాలు ప్రచురించకుండా తగ్గించామని చెప్పుకొచ్చారు. 906 పాఠశాలల్లో అనేక విద్యా సంస్కరణలు తీసుకువచ్చామని వివరించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత తీసుకువచ్చామని పేర్కొన్నారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతీసిన జగన్

నెల్లూరు: జగన్ అహంకారంతో మాట్లాడితే ఏ దేవుడు కూడా క్షమించరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హితవు పలికారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడినందుకు జగన్ వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై సోమిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నెల్లూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ అంటే అంత లోకువగా ఉందా అని ఫైర్ అయ్యారు. పరకామణి చోరీ కేసు విషయంలో అహకారంతో జగన్ మాట్లాడిన తీరును హిందూ సమాజం క్షమించదని వార్నింగ్ ఇచ్చారు. టీటీడీ హుండీ చోరీ చేస్తే తప్పేంటని అంటావా...? అని ఫైర్ అయ్యారు. పవిత్రమైన శ్రీవారి హుండీలో చేయి పెట్టినా తప్పు లేదన్నట్లుగా మాట్లాడుతావా...? అని మండిపడ్డారు. 'వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాత కోరికలు తీరిన భక్తులు తమ నగలను శ్రీవారికి సమర్పించుకుంటారని.. కానీ నువ్వు శ్రీవారినే నిలువు దోపిడీ చేసిన రకం. సీఎంగా ఉన్నప్పుడు శ్రీవారి విషయంలో నువ్వు అనేక పాపాలు చేశావు. ఆ పాపాలే శాపాలై నిన్ను 11 సీట్లకు పరిమితం చేసింది. అయినా ఇంకా విమర్శిస్తునే ఉన్నావు. శ్రీవారి హుండీ నుంచి రూపాయి తీసినా పాపమే... అలాంటింది పరకామణి చోరీ... ఏదో చిన్న చోరీ అంటావా..? నీకు ఎంత ధైర్యం. ఒకటి గుర్తుంచుకో.. నువ్వు చేసిన పాపాలకు ఎక్కడ దాకున్నా మీ దేవుడు కూడా అసహ్యించుకుంటారు. భగవంతుడి విషయంలో అహంకారపూరితంగా మాట్లాడిన నిన్ను మీ దేవుడు కూడా క్షమించరు. శ్రీవారి హుండీ విషయంలో జగన్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి. వైసీపీలోని హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు కూడా మరో మతాన్ని విమర్శిస్తే సమర్థించరని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.

# నర్సంపేటలో రూ.532 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన




వరంగల్: బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉండగా గత పదేళ్లలో భారీగా ఆస్తులు సంపాదించారు.. కానీ ఈ ప్రాంతం అభివృద్ధిని గాలికి వదిలేశారని సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ఆనాడు వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లేనని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం.. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తూ.. వరికి ప్రోత్సాహకాలిచ్చామని తెలిపారు. సన్న వడ్డుల పండిస్తే 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. ఉచిత విద్యుత్ పేటెంట్ మా పార్టీదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పాలకులు ఫాంహౌస్ లు కట్టుకున్నారు, విమానాలు కొన్నారు.. ఉద్యమగడ్డ వరంగల్ కు మాత్రం ఏమీ ఇవ్వలేదని ఘాటు విమర్శలు చేశారు. గత పాలకులు రైతు రుణమాఫీ చేయలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేసింది.. రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం.. 3 కోట్ల 10 లక్షల మందికి ఈ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. వరంగల్ విమానాశ్రయం కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడూ ప్రయత్నించలేదు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి కొత్తగా ఒక్క ఎయిర్‌పోర్టు ను కూడా సాధించలేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేటలో పర్యటించారు. రూ.532 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నర్సంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. వరంగల్ గడ్డకు చెందిన ఎందరో వీరులు తమ పరాక్రమాన్ని ప్రపంచానికి చూపారు. కాకతీయ యూనివర్సిటీ పోరాటాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తాయి. తెలంగాణ వస్తే.. సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ జిల్లా ప్రజలు ఆశించారు. కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదు. మీ ఓటునే ఆయుధంగా మార్చి.. గడీల పాలనను కూల్చారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తవుతోంది. వరి వేస్తే.. ఉరి వేసుకున్నట్టే అని ఆనాటి సీఎం కేసీఆర్ అన్నారు. ఈ ప్రభుత్వం మాత్రం.. రైతు పండించిన చివరి గింజ వరకు కొంటోంది. కాంగ్రెస్ వస్తే.. కరెంట్ ఉండదని ఆనాటి సీఎం దుష్ప్రచారం చేశారు. రైతు బంధు బంద్ అవుతుందని ప్రజలను బెదిరించారు. కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చాక.. రాష్ట్రాన్ని దోచుకున్న వారి పవర్ మాత్రమ్ కట్ అయ్యింది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌పై పేటెంట్ హక్కు ఉన్నది కాంగ్రెస్‌కు మాత్రమే. గత సీజన్‌లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లను రైతు భరోసా కింద ఇచ్చాం. ఈ దేశంలో వరి అత్యధికంగా పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. రాష్ట్రంలో 1.10 కోట్ల రేషన్ కార్డుల ద్వారా.. 3.10 కోట్ల మంది లబ్దిదారులకు సన్నబియ్యం ఇస్తున్నాం. రేషన్ కార్డుల్లో కొత్తవారికి చేర్పులు, మార్పులకు అవకాశం కల్పించాం. సన్నబియ్యం ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నాం అని సీఎం అన్నారు. రేవంత్ తో సహా వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి. వరంగల్ ఎమ్మెల్యేలు, నాయకులు, అధికారులు సీఎం రేవంత్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నర్సంపేటపై వరాల జల్లు కురిపించారు సీఎం రేవంత్. రూ.532.24 కోట్లతో నర్సంపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల, వసతి గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ÷ఔ.82.56 కోట్లతో హన్మకొండ–నర్సంపేట–మహబూబాబాద్ రోడ్డు విస్తరణ, మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.17.28 కోట్లతో నర్సంపేట–పాఖాల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 56.40 కోట్లతో నర్సంపేట నుంచి నెక్కొండ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 20 కోట్లతో నర్సంపేట పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. వైఎస్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి పేదవాళ్లకు ఇచ్చారు.. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చి పేదల్ని మోసం చేశారు.. పేదల ఆత్మ గౌరవం పెంచేందుకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.. 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ కు ఏమేమి ఉన్నాయో వరంగల్ కు కూడా అవే తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. మార్చి 31 లోపల వరంగల్ లో ఎయిర్ పోర్టును ప్రారంభించుకుంటామన్నారు. వరంగల్ లో అండర్ డ్రైనేజ్, ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించుకుంటాం.. సౌర విద్యుత్ ని ఉత్పత్తి చేసే బాధ్యతను మహిళలకు అప్పగించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# రంగంలోకి దిగిన కేంద్రప్రభుత్వం

న్యూఢిల్లీ: ఇండిగో సంక్షోభంపై విచారణకు కేంద్రం ఆదేశించింది. సంక్షోభం నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు వెంటనే కేంద్రం రంగంలోకి దిగింది. నిర్వహణాపరమైన లోపాల కారణంగా దేశీయ విమానయాన సంస్థ ఇండిగో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. దాంతో వేలాది మంది ప్రయాణికులు అవస్థలు పడుతుండగా.. ఈ గందరగోళం ఇప్పుడప్పుడే కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం రంగంలోకి దిగింది. శుక్రవారం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. భవిష్యత్తులో ఇలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా ఈ విచారణలో భాగంగా అధికారులు సిఫార్సులు చేయనున్నారు. ఇక ప్రస్తుత పరిస్థితులపై పౌరవిమానయాన శాఖ నిరంతరం సమీక్ష జరుపుతోంది. విమాన కార్యకలాపాలను సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రయాణికులకు ఎప్పటికప్పుడు అప్‌డేట్లు అందించేలా 24/7 అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. విమానయాన సంస్థలతో సమన్వయం, ప్రస్తుత సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే లక్ష్యంతో దీనిని అందుబాటులోకి తెచ్చారు. కంట్రోల్ రూమ్‌కు కాల్ చేయాల్సిన నంబర్లు 011-24610843, 011-24693963, 096503-91859 అని తెలిపింది. ఈ క్రమంలో ఇండిగో సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు నిర్ణయించినట్టు తెలిపింది. సంక్షోభానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. గత నాలుగైదు రోజులుగా ఇండిగో విమాన సర్వీసుల సామూహిక రద్దుతో తలెత్తిన సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ప్రభుత్వం నిర్ణయించినట్టు కేంద్ర విమానయాన శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇండిగో సర్వీసుల్లో ఎక్కడ పొరపాటు జరిగింది, ఇందుకు బాధ్యులెవరనేది దర్యాప్తులో గుర్తించి, అవరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. భవిష్యత్తుల్లో ఇలాంటి అంతరాయాలు తలెత్తకుండా, ప్రయాణికులకు కష్టం కలకుండా చూస్తామని వివరించింది. ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేదని, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, పేషెంట్లు, ఇతరులు అ÷–జ్గ÷ంట్ అవసరాల కోసం ప్రయాణాలు సాగిస్తుంటారని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సి ఉంటుందని పేర్కొంది. ÷÷–లట్ సర్వీసులు శనివారం నుంచి తిరిగి ప్రారంభమవుతాయని అంచనా వేస్తున్నామని, మూడు రోజుల్లోగా పూర్తిగా పునరుద్ధిస్తామని తెలిపింది.కాగా, నలుగురు సభ్యులతో కూడిన దర్యాప్తు కమిటీని కేంద్రం పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా ఇండిగో ఫ్లైట్స్‌కు కలిగిన తీవ్ర అంతరాయం, ఇందుకు దారితీసిన పరిస్థితులపై కమిటీ దర్యాప్తు చేసి నివేదికను 15 రోజుల్లోగా సమర్పించనుంది.

# గురువును దైవంగా భావించే సంస్కృతి మనది

పల్నాడు:గురువును దైవంగా భావించే అరుదైన సంస్కృతి మనదని, తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులే మనల్ని ఎక్కువగా ప్రభావితం చేస్తారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. చదువు చాలా బలమైన ఆయుధమని, లక్ష మెదడ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని అన్నారు. ఏ మాధ్యమంలో చదివామనేది ముఖ్యం కాదని.. విభిన్న అంశాలపై పట్టు సాధించడం ముఖ్యమని సూచించారు. అబ్దుల్ కలాం వంటి వారు తమిళ మాధ్యమంలో చదివి మిసైల్ మ్యాన్‌గా, రాష్టపతిగా ఎదిగారని గుర్తుచేశారు. చిలకలూరిపేట ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించాలన్న మంత్రి లోకేష్ ఆలోచన అద్భుతమని డిప్యూటీ సీఎం ప్రసంసించారు. మైలవరపు కృష్ణ తేజ తాతగారు గుండయ్య పేరుతో కూడలి ఉండటం ఆయన సేవా నిరతిని గుర్తు చేసిందన్నారు. అప్పట్లో పెద్దలు పాఠశాలలకు స్థలాలు ఇచ్చేవారని, కానీ ఇప్పుడు కొందరు స్థలాలు లాక్కుంటున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ పలు కీలక విషయాల గురించి మాట్లాడారు. పిఠాపురంలో విద్యార్థుల మధ్య చిన్న గొడవను కులాలకు అంటగట్టారని మండిపడ్డారు. కేరళలో తల్లిదండ్రుల సంఘాలు చాలా బలంగా ఉంటాయని, క్రియాశీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాల కారణంగా పిల్లల బలాబలాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం కార్యక్రమం 67 లక్షల మందికి అందించినట్లు తెలిపారు. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ చాలా అద్భుతంగా ఉందని, వారు తయారు చేసిన పరికరాలు నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ క్రీడా మైదానం సరిపోవడం లేదని విద్యార్థులు తన దృష్టికి తెచ్చారని, క్రీడా మైదానం సమకూర్చే విషయం విద్యాశాఖ ఉన్నతాధికారులు పరిశీలించాలని అన్నారు. గ్రంథాలయంలో పిల్లల సంఖ్యకు సరిపడా పుస్తకాలు లేవని, తన వైపు నుంచి పూర్తి స్థాయి గ్రంథాలయం ఏర్పాటు చేసి పుస్తకాలు అందిస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. పిల్లల ఆలోచనలు మెరుగు పర్చటానికి లైబ్రరీ ఎంతో అవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు జనసేన నేతలు, కార్యకర్తలు చేయూత అందించాలని కోరారు. పాఠశాలలో పది కంప్యూటర్లు మాత్రమే ఉన్నాయని, తన వైపు నుంచి 25 కంప్యూటర్లు పంపిస్తానని స్పష్టం చేశారు. బాలికలకు ఆత్మరక్షణ విద్య చాలా ముఖ్యమన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పౌషకాహారం చాలా అవసరమని వివరించారు. చిన్నప్పుడు సోషల్ టీచర్ చెప్పిన అంశాలు తనన్ను ఇప్పుడు బలంగా నిలబెట్టాయన్నారు. విద్యార్థులను భవిష్యత్తు కోసం తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు.మన జీవితాలను మార్చిన శాస్త్రవేత్తలను గుర్తు పెట్టుకుని గౌరవించటం తన తల్లి నుంచి నేర్చుకున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి ఉంటుందని వ్యాఖ్యానించారు.

# సాయి ఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యత



హైదరాబాద్: సాయిఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యతని బిఆర్ఎస్ ఆరోపించింది. బిసి రిజర్వేషన్ల పేరుతో మోసం చేయడం వల్లనే అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడని విమర్శించింది. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణమైన మోసానికి సాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడవడాన్ని తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కులగణనను మొదలుకుని న్యాయస్థానాల్లో నిలబడని జీవోల దాకా కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి ఆడిన రాక్షస రాజకీయ క్రీడలో తమ్ముడు సాయి ఈశ్వర్ బలైపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. బీసీ బిడ్డ ఆత్మబలిదానానికి కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ఎన్నటికీ క్షమించదని తెలిపారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అధికార దాహానికి బలైన ప్రాణం ఇది అని పేర్కొన్నారు. సాయి ఈశ్వర్ ఆత్మకు శాంతి కూరాలని ఆ దేవుడిని హరీశ్‌రావు ప్రార్థించారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని సాయి ఈశ్వర్ ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తీన్మార్ మల్లన్నను కలవడానికి వెళ్లిన సాయిఈశ్వర్ గురువారం సాయంత్రం.. ఆయన ఆఫీసు ముందు పెట్రోల్ పోసుకుని నిప్పటించుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు ÷రిరజన్, పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న వారు మంటలను ఆర్పివేసి సాయిఈశ్వర్‌ను గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడే పరిస్థితి విషమించడంతో శుక్రవారం సాయిఈశ్వర్ ప్రాణాలు కోల్పోయాడు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

హైదరాబాద్: తమ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించే బాధ్యత తీసుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో అర్బన్ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇక్కడ జీ ప్లస్ త్రీ, జీ ప్లస్ ఫోర్ విధానంలో నిర్మిస్తాం. మధ్యతరగతి వర్గాలకూ మంజూరయ్యేలా చర్యలు చేపట్టాం. ప్రస్తుతం 3.82 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గగత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు.

# అభివృద్ధి చేశాం....అవకాశం ఇవ్వండి.మండల కేంద్రంలో క్యామఅజంతా గెలుపు కీలకం.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి జిల్లా గణపురం మండల కేంద్రంలో గణపురం మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం రాళ్ళ. కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది.ఇట్టి సమావేశములో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఘనపురం మండలం కేంద్రాన్ని కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేశామని అభివృద్ధి ధ్యేయంగా తన మన తారతమ్యం లేకుండా పని చేశామని ఓటు అడిగే నైతిక హక్కు మనకే ఉందని స్పష్టం చేశారు.

కె.సి.ఆర్ కి మించిన సంక్షేమ పథకాలు అమలు చేస్తామని మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఓట్లు అడిగే కాంగ్రెస్ నాయకులను రైతులకు రైతు భరోసా ఏదని,మహిళకు 2500,ఆసరా పింఛన్లు 4000,తులం బంగారం,విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్,కె.సి.ఆర్ కిట్టు , కంటివెలుగు, బతుకమ్మ పండుగ చీరలు ఏమయినాయి అని నిలదీయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశములో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్క్రబ్ టై ఫస్ వ్యాధిపై అవగాహన

**ఉదయం న్యూస్ సి.బెళగల్ డిసెంబర్ 5**




స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలుకు దొడ్డిసచివాలయ ఏఎన్ఎం మంగమ్మ పేర్కొన్నారు. ఈ వ్యాధి గూర్చి గ్రామ ప్రజలకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం మంగమ్మ మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ వ్యాధి రికె టిసియా అను బ్యాక్టీరియా వలన సోకుతుందని గ్రామాలలో పశు వులకు ఉండే పిడుదలు మరియు చిడుములు ద్వారా సంక్రమిస్తుందని ఈ మైట్స్ అతి చిన్నగా రెండు మిల్లీమీటర్ల పొడవుతో ఎర్రగా ఉండి ఎనిమిది కాళ్లు కలిగి ఉంటుందని ముఖ్యంగా ఎలుకలు, చుంచు ఎలుకలు, పందికొక్కులు రక్తం పీలుస్తూ పరాన జీవులుగా నివసిస్తాయి, ఈ వ్యాధి సోకిన వారికి తీవ్రమైన తలనొప్పి, జ్వరం, వంటినొప్పులు, శరీరం మీద దద్దుర్లు అలాగే చర్మంపై మైటలార్వా కొట్టిన చోట నొక్కబడినట్లున్న ఎర్రటిపండు ఏర్పడి నల్లని పెచ్చులతో కూడి ఉంటుంది. ఈ వ్యాధి మనిషి నుండి మనిషికి వ్యాపించదు. ముఖ్యంగా ఈ వ్యాధి నివారణకు ఎలుకలను నిర్మూలించడం అవసరం అలాగే రైతులు పొలముల యందు గడ్డి కోయు వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి హేమలత, ఆశ వర్కర్ ఈరమ్మ గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు ప్రతిపాదన

**\కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి. రాయలు,**

**తిరుపతి ఉదయం న్యూస్ ప్రతినిధి**



తిరుపతిలో కొత్త బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటుపై ప్రతిపాదనలను ఢిల్లీలోని కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి సి రాయలు కార్యాలయంలో ప్రతిపాదనను సమర్పించి ప్రారంభించారు. తిరుపతిలోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి. రాయలు, న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్లోని తన చాంబర్లో కేంద్ర రైల్వే సుమంత్ అశ్విని వైష్ణవ్ ను కలిసి, తిరుపతిలో ప్రధాన కార్యాలయంతో కొత్త బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు ప్రతిపాదనను సమర్పించి ప్రారంభించారు. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన మంత్రి కె. రామ్ మోహన్ నాయుడు, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు మరియు అనేక మంది కమిటీ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఈ బృందం నేతృత్వం వహించిన నరసరావుపేట ఎంపీ, టిడిపి పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ లావు కృష్ణ దేవరాయులు నేతృత్వంలో చర్చలు జరిగాయి అని ఒక ప్రకటనలో తెలిపారు.

## బీసీ ఉద్యమ తొలి అమరుడు సాయి ఈశ్వర చారి కి జోహార్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కొడంగల్ నియోజకవర్గ బీసీ సోదరులకు బీసీ బంధువులకు మన బీసీ 42% రిజర్వేషన్ల కొరకై, గురువారం క్యానిస్ ఆఫీస్ దగ్గర ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నం చేసుకున్న ఈశ్వర చారి మృతి చెందాడు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సోదరులు కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో తన ఆత్మ శాంతి కోరాలని 42% రిజర్వేషన్ను సాధించి ఘనమైన నివాళి.

# కస్తూర్బా స్కూల్ లో 3.0 పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం



**నందవరం (ఉదయం న్యూస్)**

మండల కేంద్రంలోని కస్తూర్బా స్కూల్ నందు పేరెంట్స్ మీటింగ్ దేశ అభివృద్ధిలో మహిళలు భాగస్వామ్యులు కావాలని ప్రిన్సిపల్ శైలజ,తహసిల్దార్ శ్రీనివాసులు,డిప్యూటీ ఎంపీడీఓ సందీప్,హెడ్ కానిస్టేబుల్ కోదండరామిరెడ్డి తెలిపారు.మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశం బుధవారం నందవరం కేజీబీవీ పాఠశాల నందు ప్రిన్సిపల్ శైలజ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ముఖ్య అతిథులు, విద్యార్థుల తల్లిదండ్రులను కేజీబీవీ పాఠశాల బృందం ఘనంగా ఆహ్వానం పలికింది. ప్రిన్సిపల్ శైలజ,ఉపాధ్యాయులు మాట్లాడారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామని తెలిపారు.విద్యార్థుల చదువుపట్ల తల్లిదండ్రులు కూడ శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలన్నారు. తహసిల్దార్ శ్రీనివాసులు,డిప్యూటీ ఎంపీటీఓ సందీప్,కానిస్టేబుల్ కోదండరామిరెడ్డి మాట్లాడారు.మంచిగా చదివి మహిళలు దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు.ప్రతి రంగంలో మహిళలు విశేషంగా రాణిస్తున్నారన్నారు. దృఢమైన సంకల్పంతో ఉన్నత లక్ష్యాల సాధనకై కృషి చేయాలన్నారు.విద్యార్థులు చదువులను మధ్యలో మానిపించి బాల్యవివాహాలు చేయటం,కూలి పనిలకు పంపించడం చేయరాదన్నారు.విద్యార్థినీలను చదివించి వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దాలన్నారు.

# విద్యార్థులే గ్రామాలకు పట్టుకొమ్మలు

**-నలకదొడ్డి టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్**

**పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్):**




-రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే కె.ఈ.శ్యాంకుమార్ టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్ ఆదేశాల మేరకు పత్తికొండ మండల పరిధిలోనే నలకదొడ్డి గ్రామంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాలలో మూడవ పేరెన్స్ విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులు కొరకు ఇంట్లో ఎంతమంది విద్యార్థులు చదువుతుంటే అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం కార్యక్రమాని నిర్వహించారు తలలో ఖాతాలో 15 వేల రూపాయలను జమ చేయడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు అన్నారు. అదేవిధంగా సీజనల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పోషక ఆహార విటమిన్లు ఐరాన్ కలగాలని విద్యార్థులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తూ విద్యార్థుల ఎదుగుదలకు ప్రభుత్వం ఎంతో సహకారం అందిస్తుందని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తు బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని కొనియాడారు.కావున విద్యార్థులు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెంది పట్టుకొమ్మల్లా నిలుస్తారని అన్నారు.అనంతరం సమావేశంలో పాల్గొన్న వారందరికీ గ్రామ టిడిపి కార్యకర్తలు మల్లికార్జున, రామలింగప్ప అన్నదాన కార్యక్రమాని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎంపీయుపి హెడ్మాస్టర్ కౌలుట్లయ్య,మల్లికార్జున,టిడిపి నాయకులు రఘు శేఖర్,లక్ష్మీరెడ్డి,ఆంజనేయ,రామలింగప్ప, శీను,రామాంజనేయలు,తదితరులు



# కాంగ్రెస్ కు జై కొట్టిన జయన్న తిరుమలాపురం యువత

**ఉదయం న్యూస్ వనపర్తి.**

పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 45 మంది యువకులు .సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.

వనపర్తి జిల్లా,గోపాల్పేట మండలం జయన్న తిరుమలపురం గ్రామానికి చెందిన 45 మంది యువకులు మెకానిక్ రాములు ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా %దీ=ూ% పాలనలో యువకులు తీవ్రంగా నష్టపోయామన్నారు.

నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనిరుద్యోగులకు ప్రభుత్వపరమైన ప్రైవేట్ పరమైన ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పథకాలకు పనితీరుకు ఆకర్షితులమై నేడు ఎమ్మెల్యే మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయు పై దురుసగా మాట్లాడిన చెప్పుకునే వ్యక్తి శివశంకర్ ?

**నిర్మాణ పనులకు నీటిని ఎక్కడి నుండి వాడుతారు**





**నందవరం(ఉదయం న్యూస్)**

మండల కేంద్రంలో కస్తూర్బా ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి నీటిని ఎక్కడ నుంచి వాడుతున్నారని సదరు సబ్ కాంట్రాక్టర్ ను వివరణ కోరగా నీవు ఎవరు నీకెందుకు చొప్పాలి నీవు అడిగితే చొప్పలనా అని పాత్రికేయుడు పై దురుసుక మాట్లాడిన సంఘటన చోటుచేసుకుంది.వివరాలలోకి వెళితే మండల కేంద్రమైన నందవరం కస్తూరిబా పాఠశాల అవరణంలో నిర్మిస్తున్నటువంటి నూతన కాలేజ్ నిర్మాణ పనులకు విద్యార్థులు వాడే త్రాగునీటి ని వాడడం వలన విద్యార్థుల కు ఇబంది కలుగుతుందని కాబట్టి మీరు బయట నుండి తెచుకోవాలని సూచిన సదరు కాంట్రాక్టర్ వాటర్ అలాగే వాడడం వలన ఎక్కడి నుండి వాడుతున్నారు అని సదరు పాత్రికేయుడు సబ్ కాంట్రాక్టర్ శివశంకర్ ను వివరణ కోరకు ఫోన్ చేస్తే అడిగితే నీకు సమాధానం చెప్పాలన నీవు చోపితే పని నిలబెడుతా అని వ్యాటకారం గా మాట్లాడమే గాక మీలాంటి చిన్న చిన్న పత్రికల విలేకరులకు ఎంతో మంది చేస్తుంటారు బయపడాలన నేను ఎమ్మెల్యే తో మాట్లాడుకున్న 10% పర్సెంట్ ఇచ్చాను. నువ్వు ఏదైనా మాట్లాడాలి అనుకుంటే ఎమ్మెల్యే తో మాట్లాడుకో అని వెటకారం మాటలు మాట్లాడడం విడ్డూరంగ ఉందని ఇలాంటి వారికి ఎమ్మెల్యే సైతం వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం అని ఇలాంటి వారి వలన పార్టీ పై వ్యతిరేకత వస్తుందని ఖాయమని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా ముగిసిన పేరెంట్స్ టీచర్ మీటింగ్ 3.0 కార్యక్రమం

**ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిన.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పేరెంట్స్%-% టీచర్ 3.0 కార్యక్రమం మండల వ్యాప్తంగా ఘనంగా ముగిసింది.తుగ్గలి మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల యందు ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తల్లిదండ్రుల ఆధ్వర్యంలో పిటీఎం 3.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని విద్యాభివృద్ధికి మరియు పాఠశాల అభివృద్ధికి విలువైన సలహాలను మరియు సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులను ప్రధానం చేశారు. మండల కేంద్రమైన తుగ్గలి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,మాజీ జడ్పిటిసి వరలక్ష్మిలు విద్యార్థులకు విలువైన సూచనలను సలహాలను తెలియజేశారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తహసిల్దార్ రవి, మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు,తుగ్గలి సర్పంచ్ రవి లు బహుమతులను ప్రధానం చేశారు. అదేవిధంగా పెండేకల్ ఆర్ఎస్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు,తుగ్గలి లోని నోవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు తిప్పయ్య, బొందిమడుగుల లోని ప్రభుత్వ పాఠశాల యందు సర్పంచ్ గౌరవ సలహాదారులు సలింద్ర యాదవ్ లు విద్యార్థులకు మంచి సందేశాలను అందించారు. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు అందు పిటిఎం 3.0 కార్యక్రమాన్ని తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం కృషి... మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..

**అవుకు డిసెంబర్ 5(ఉదయం న్యూస్):**



అవుకు పట్టణంలో శుక్రవారం రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పర్యటించారు. అవుకు పట్టణానికి చేరుకున్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఐ .ఉగ్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల కలిసి నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఐ .ఉగ్రసేనారెడ్డి, చల్లా భాస్కర్ రెడ్డి, ఆకుల నాగిరెడ్డి, దంతల రమణ, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓట్ల రాజకీయంలో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ !

సమాజాం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను ప్రభుత్వాలు అస్సలు పట్టించుకోవడం లేదు. ఏదైనా ఘోరం జరినప్పుడు సంతాపం తెలియచేయడం..తరవాత మర్చిపోవడం షరమామూలుగా మారింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో పాలనలో కొత్తదనం కనిపించడంలేదు. భవిష్యత్ నిర్మాణం దిశగా వారి ఆలోచనలు లేవు. అధికారం ఉందికదాని ప్రజాధానం వృధాగా ఖర్చు చేస్తున్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి కుప్పలు పెడుతున్నారు. కెసిఆర్, జగన్ బాటలోనే రేవంత్, చంద్రబాబు నాయుడుల పాలన సాగుతోంది. ఉట్టి కెగరలేనమ్మ ఆకాశానికి ఎగిరిందన్న రీతిలో పాలకుల తీరు ఉంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ గ్రామాల్లో ప్రధానంగా కోతల బెడద విపరీతంగా ఉంది. గత సిఎం కెసిఆర్ కోతులు వాపస్ పోవాలె అని నినాదం ఇచ్చారు. అది అక్కడికే ఆగిపోయింది. కోతులుకూడా కెసిఆర్వి కోతలే అనుకున్నాయేమో గ్రామాలు వదలడం లేదు. గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. మొన్నటికి మొన్న వీధి కుక్కల బారిన పడి ఓ మూగబాలుడు ఆస్పత్రి పాలయ్యాడు. వీటిని నిరోధించే కార్యక్రమం చేపట్టడం లేదు. కోతుల కారణంగా తెలంగాణ పల్లెల్లో జనజీవనం తీవ్ర ప్రభావం చూపుతోంది. పంటలు నాశనం అవుతున్నాయి. ఇళ్లన్నీ ధ్వంసం అవుతున్నాయి. ప్రజలపై పడి రక్కుతున్నాయి. దీంతో ప్రతి ఇల్లూ ఓ జైలులాగా తయారయ్యింది. ఇంటికి గేట్లు పెట్టుకుని ప్రజలు తాళాలు వేసుకుంటున్నారు. తినడానికి గతిలేని వారు కూడా ఇంటికో గేటు పెట్టుకోవడం తప్పనిసరి

అయ్యింది. తాజాగా ఈ విషయాన్ని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లోక్సభలో ప్రస్తావించారు. తెలంగాణతో పాటు దేశం యావత్తూ సమస్య ఉందన్నారు. దీనిపై జాతీయ విధానం తీసుకోవాలని, కోతుల నిర్మూలన చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ ఆయన అధికారపార్టీ ఎంపి అయినా చెవిటివాడి ముందు శంఖం పూరించినట్లే. దీనిపై స్పందిస్తారని అనుకోవడానికి లేదు. ఎందుకంటే పార్లమెంట్ ఆవరణలోకి కుక్కతో వచ్చారని కాంగ్రెస్ ఎంపి రేణుకాచౌదరిపై అధికార పార్టీ ఎంపి జగదాంబికాపాల్ రచ్చ చేశారు. ఇలాంటివి చేయడం సులభమే కానీ..వీధి కుక్కల బెడదను తప్పించే ప్రయత్నం మాత్రం చేయరు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత బస్సు పేరుతో వందలకోట్లు తగలేస్తున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ఆర్చరీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆర్ధిక సాయం

## జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలి

**ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు, డిసెంబర్ 5**



: జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎఎస్. దినేష్ కుమార్ శుక్రవారం తన ఛాంబర్ లో అంతర్రాష్ట్ర సీనియర్ ఆర్చరీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్న క్రీడాకారులకు ఈ సాయం అందించడం ద్వారా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి కలెక్టర్ చొరవ చూపారు. ఈ అంతర్రాష్ట్ర సీనియర్ ఆర్చరీ పోటీలు ఈ నెల 11 మరియు 12 తేదీలలో తెలంగాణ రాష్ట్ర రాజధానియైన హైదరాబాదులో నిర్వహించబడతాయి. జిల్లా కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి, జిల్లాకు, రాష్ట్రానికి కీర్తి తీసుకురావాలి అని ఆకాంక్షించారు. ఆర్థిక సహాయం అందుకున్న క్రీడాకారులను జిల్లా కలెక్టర్ తో పాటు, డిఎస్డిఓ, ఇతర ఉన్నతాధికారులు అభినందించారు. ఈ ప్రోత్సాహం క్రీడాకారులకు మరింత ఉత్తేజాన్ని ఇస్తుందని అధికారులు తెలియజేశారు.

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

**ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు, డిసెంబర్ 05**



: సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 95 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్ , పాడేరు ఇంచార్జ్ ఆర్ డివో ఎస్ విఎస్ లోకేశ్వరరావు సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి %Meekosam.ap.gov.in% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. స్వీకరించిన ఫిర్యాదులు కొన్నిపాడేరు మండలం పాడేరు పంచాయతీ లోచలి పుట్టు గ్రామానికి చెందిన జి పార్వతి ఇంటి పట్టా ఇచ్చారు కానీ ఇంటి నిర్మాణానికి స్థలం మంజూరు చేయలేదని అర్జీ సమర్పించారు. హుకుంపేట మండలం రంగశీల పంచాయతీ బొడ్డ పుట్టు గ్రామానికి చెందిన టి. రోయిలా పెన్షన్ మంజూరు చేయమని కోరారు. చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయితీ గేర్రెల గడ్డ గ్రామానికి చెందిన జి శ్యామల సర్పంచ్ జి. వెంకటస్వామి, జి రాజేశ్వరి ఆశా వర్కర్ గ్రామానికి నూతన అంగనవాడి కేంద్రం మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. పెదబయలు మండలం ఇంజరి పంచాయతీ పనగరాయి, సరియాపల్లి గ్రామానికి చెందిన జి. నిర్మల, ఎంపీటీసీ గ్రామంలో విద్యుత్తు డిటిఆర్ పాడైనందున కొత్తది ఏర్పాటు చేయాలని కోరారు. హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ మజ్జి వలస గ్రామానికి చెందిన మజ్జి హరి, ఎంపీటీసీ, బాకురువలస గ్రామం నుండి సొంటారి పాడు గ్రామం వరకు ఐదున్నర కిలోమీటర్లు రహదారి నిర్మాణం చేపట్టమని విన్నవించారు. పాడేరు మండలం వంజంగి పంచాయతీ పోతురాజు మెట్ట, వైసంపాలు, రాసమెట్టి గ్రామాలకు పాఠశాల నిర్మాణం చేపట్టమని గ్రామాలకు చెందిన కె రాజారావు కే యేసయ్య బాబు, పి కొండయ్య బాబు కోరారు. పాడేరు మండలం జి. ముంచింగి పుట్టు పంచాయతీ కొత్త వీధికి చెందిన పి. పద్మ, వి. కన్యాకుమారి, పి. స్వాతి మంచినీటి కొళాయి మంజూరు చేయమని అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.బి.కె పరిమళ, భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, డిఆర్డిఏ పిడి వి మురళీ, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి . కృష్ణ మూర్తి నాయక్ , జిల్లా మత్స్య శాఖ అధికారి సూర్య రావు, జిల్లా క్రీడా అభివృద్ధి శాఖ అధికారి జగన్మోహన్ రావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్.వి. రమణా రావు, రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, డిపివో కె.పి. చంద్ర శేఖర్, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు , డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ .జయప్రకాష్, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, జిల్లా ప్రణాళిక అధికారి పి. ప్రసాద్, పాడేరు ఐటిడిఏ ఏవో హేమలత పలువురు తాహాసిల్దార్లు తదితరులు ఉన్నారు.

# సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**మద్దూరు మండలంలోని మద్దూరు, రేబర్తి గ్రామాలు



దుల్మిట్ట మండలంలోనీ బైరాన్ పల్లి, దుల్మిట్ట, కొండాపూర్ గ్రామాలు మరియు అక్కన్న పెట మండలంలో రామవరం గ్రామపంచాయతిల లో నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
మద్దూరు క్లస్టర్ లో మద్దూరు, గాగిల్లాపూర్, నర్సాయి పల్లి. క్లస్టర్ లో రేబర్తి, వంగపల్లి, వల్లాం పట్ల. బైరాన్ పల్లి క్లస్టర్ లో బైరాన్ పల్లి, బెక్కల్, తోర్నాల. దుల్మిట్ట క్లస్టర్ లో దుల్మిట్ట, జాలపల్లి, లింగాపూర్.
కొండాపూర్ క్లస్టర్ లో కొండాపూర్, కోటిగల్, దుబ్బతండ, హనుమ తండా, రెడ్నాయక్ తండా.
రామవరం క్లస్టర్ లో రామవరం, పోతారం జె, కపూర్ నాయక్ తండా, నందరం, సేవాలాల్ మహరాజ్ తండాగ్రామాల నామినేషన్ స్వీకరిస్తునట్లు అధికారులు కలెక్టర్ కి తెలిపారు.
జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి అనుసరిస్తూ జిల్లాలో 3 విడత నామినేషన్ ప్రక్రియ 9 మండలాల్లో ఆయా క్లస్టర్ లలో ఎక్కువ నామినేషన్ దాఖలు చేయడానికి వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

# ఏకమైన మున్ననూర్

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ఏకగ్రీవమైన 6వ వార్డు అభ్యర్థి. కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న గ్రామ యువకులు. వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం మున్ననూర్ గ్రామం. కాంగ్రెస్ పార్టీ పక్షాన ఏకమైంది. గ్రామ %BRS% సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కుమారుడు వంగూరు స్వామి తన సర్పంచ్ నామినేషన్ను ఉపసంహరించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈయన వెంట గ్రామ యువకులు 20 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.
వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున ఏకగ్రీవమైన 6 వ వార్డు సభ్యుడు సోడే నరసింహను ఎమ్మెల్యే గారు శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం మండల అధ్యక్షులు సత్యం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధీర మల్లు యాదవ్, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, రాజు, వెంకట్రాంరెడ్డి, కే రాములు, కే చంద్రయ్య, స్వామి, సురేష్, శివశంకర్ గౌడ్, బాలపీరు, రాజేశ్వర్ రెడ్డి, నరసింహ, హరీష్, మధు, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులందరూ ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

## మండల కేంద్రంలో ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ప్రస్తుత సమాజంలో నివసిస్తున్న వికలాంగులందరూ ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లి పలువురికి ఆదర్శంగా నిలవాలని సేక్రేడ్ తిప్పన్న తెలియజేశారు. శుక్రవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని తుగ్గలి సేక్రేడ్ ఆఫీసు నందు వెన్నెల వికలాంగుల మండల సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలను కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. వికలాంగుల పట్ల ప్రత్యేక చొరవ చూపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి వారు పాలాభిషేకాన్ని నిర్వహించారు. జిల్లా హెడ్ క్వార్టర్స్ నుంచి స్పోర్ట్స్ మాన్ రామాంజనేయులు, నాగ శేషమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులందరూ ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని, తమ హక్కుల కోసం పోరాటం చేసి ప్రభుత్వం ద్వారా పొందే పథకాలు పొందవలెనని వారు తెలియజేశారు. గ్రామస్థాయిలో సంఘాలు సమాఖ్యలు బలపడుతూ తమ సమస్యలు సాధించుకోవాలని సంస్థ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని వివరించారు. వెలుగు హెచ్డిసీసీ ఆంజనేయులు మాట్లాడుతూ వికలాంగులు గ్రామస్థాయిలో అందరి కంటే మిన్నగా పొదుపులు చేసుకుంటూ సమాజంలో గౌరవంగా జీవిస్తున్నారని కొనియాడారు, అదేవిధంగా కుటుంబాలకు కూడా వారే ఆధారమని వివరించారు. ఎంపీడీవో విశ్వమోహన్ మాట్లాడుతూ వికలాంగులకు ప్రతి సమస్యను మా దృష్టికి తీసుకువచ్చిన యెడల ప్రతి సమస్యను పరిష్కరిస్తామని సభాముఖంగా హామీ ఇస్తున్నానని వివరించారు. సీనియర్ టెక్నీషియన్స్ మాట్లాడుతూ వికలాంగుల వర్క్ షాపు వలన ఈరోజు సమాజంలో ప్రతి వికలాంగుడు హుందాగా తిరుగుతున్నాడంటే తిప్పన్న ఆలోచన ముఖ్యమని వివరించారు. పరికరాలు కావలసినవారు తుగ్గలి, డోన్ మండలం నందు లభించునని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వ మోహన్, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, సేక్రేడ్ డైరెక్టర్ సీసీ తిప్పన్న, ఆర్డిటి ఏటీఎల్
ధనుంజయ్, వెలుగు
హెచ్డి సీసీ ఆంజనేయులు, పద్మ, సెక్రెడ్ సీనియర్ టెక్నీషియన్ ఆదిశేషయ్య, మండల సమాఖ్య అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, చంద్ర, హనుమంతప్ప, గోవిందరాజులు, ఏరియా కోఆర్డినేటర్ రామాంజనేయులు, మండల కోఆర్డినేటర్స్ తుగ్గలి
ప్రసన్న రాణి, ఆస్పరి వీరశేఖర్, ఆలూరు విశ్వనాథ్, స్పీచ్ తెరపిస్ట్ వీరాంజనేయులు,
జూనియర్ టెక్నీషియన్ రవి నాయక్, వివిధ గ్రామాల సంఘాల లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు చేసిన ముస్లిం సోదరులు

**రాయచోటి, డిసెంబర్05: (ఉదయం ప్రతినిధి)**



భిన్నత్వంలో ఏకత్వం దేశ ప్రగతికి సోపానమని, ఐకమత్యమే మహాబలం, హిందూ ముస్లిం ఐక్యతతోనే దేశాభివృద్ధి సాధ్యమనే లక్ష్యంతో అనమయ్య జిల్లా, రాయచోటికి చెందిన ముస్లిం మైనార్టీ సోదరుల అధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని మణికంఠ గిరి అయ్యప్ప స్వామి ఆలయం వద్ద మాల ధారణ ధరించిన 700మంది అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలువురు నాయకులు పాల్గొన్నారు. వీరికి ఆలయ కమిటీ నిర్వాహకులు, గురు స్వాములు ఘనంగా స్వాగతం పలికారు. అతిథులుగా హాజరైన వారికి స్వామి వారి దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో గురుస్వాములు బసిరెడ్డి, సురేష్, జయశంకర స్వాములను దుశ్శాలువతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. అదేవిధంగా అతిథులుగా హాజరైన వారిని కూడా అయ్యప్ప స్వాములు ఘనంగా సన్మానించి, అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని వీరు ప్రారంభించారు. కఠినమైన, దీక్ష నియమములతో అయ్యప్ప స్వామి మాలధారణ ధరించడం చాలా అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు కూడా కుల, మతాలకతీతంగా సోదరుల వలె కలిసి మెలగాలన్నారు. ఒకరి సాంప్రదాయాలను ఒకరు గౌరవించుకుంటూ సాంప్రదాయ పండుగలను నిర్వహించుకోవడం మన సాంప్రదాయమని, దాతల సహకారంతో అయ్యప్ప స్వామి ఆలయాన్ని ఏర్పాటు చేసి మాల ధారణ ధరించిన స్వాములకు వసతి సౌకర్యాలతో పాటు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న ఆలయ నిర్వాహకులకు ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డితో పాటు మైనార్టీ సోదరులు అన్వర్, గోల్డ్ ఖాదర్ బాషా, మహమ్మద్ బేగ్, అబ్దుల్ రహిమాన్, చింది మహబూబ్ బాష, అమానుల్లా, చికెన్ ఎజాస్, స్టోర్ ఎజాస్, సుభాహన్, జలాల్, నిజాం, తంజీర్, నిసార్, పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు తదితరులు హాజరయ్యారు. లిలయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారులిఅన్నదానం మహా పుణ్యకార్యం. లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాయచోటి వాస్తవ్యులు బండపల్లి బసన్న 5 వ వర్ధంతి సంధర్భంగా ఆయన కుమారుడు బండపల్లి భాను ప్రకాష్ ఆర్థిక సహాయంతోఈ మదనపల్లి రోడ్డు మార్గాన
గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రీజనల్ చైర్మన్ లయన్ షేక్. మహమ్మద్ తెలిపారు. అనంతరం దాత బండపల్లి భాను ప్రకాష్ మాట్లాడుతూ ఈరోజు మా తండ్రి బండపల్లి బసన్న5 వ వర్ధంతి సంధర్భంగా నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో మదనపల్లి రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు లయన్ పి. శివారెడ్డి, జి. రామ్ కుమార్ పాల్గొన్నారు. అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు చేసిన ముస్లింలు

# ఐఎంఏ పిడుగురాళ్ల బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్ భరత్ కుమార్ కు జాతీయస్థాయిలో అరుదైన గౌరవం దక్కింది

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, డిసెంబర్ 05 :**



ఐ. ఎం. ఏ. పిడుగురాళ్ల శాఖ అధ్యక్షుడు డా. ధూళిపాళ్ల భరత్ కుమార్ కు జాతీయ స్థాయి గౌరవం దక్కింది. ఈ మేరకు భరత్ కుమార్ కు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (%×హీూ%) జాతీయ కార్యాలయం నుండి జాతీయ కార్యదర్శి సర్బారీ దత్త ప్రకటించిన ప్రకారం, ఐ. ఎం. ఏ. పిడుగురాళ్ల శాఖ అధ్యక్షుడు డా. ధూళిపాళ్ల భరత్ కుమార్ ఐ ఎం ఏ నేషనల్ ప్రెసిడెంట్స్ అప్రిసియేషన్ అవార్డు ఇన్ ది ఫీల్డ్ అఫ్ బెస్ట్ అడ్జడ్జెడ్ లోకల్ బ్రాంచ్ ప్రెసిడెంట్ ఫర్ 2025 అవార్డుకు ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా ఉన్న శాఖాధ్యక్షుల్లో విశిష్ట నాయకత్వం, సభ్యుల సమన్వయం, మరియు శాఖ అభివృద్ధిలో చూపిన సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రకటించడం జరిగింది. ఇది పిడుగురాళ్ల శాఖకు గర్వకారణమైన విజయంగా నిలిచింది.
అవార్డు ప్రదాన కార్యక్రమం వివరాలు :కార్యక్రమం : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నేషనల్ కాన్ఫరెన్స్ 2025 %ఉ% 86వ వార్షిక సెంట్రల్ కౌన్సిల్ మీటింగ్ 27 డిసెంబర్ 2025 న అహ్మదాబాద్ – 380058, గుజరాత్ నందు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారుడా. ధూళిపాళ్ళ భరత్ కుమార్ స్పందన :ఈ ప్రతిష్ఠాత్మక గౌరవం నాది ఒక్కనిది కాదు, మా ఐ. ఎం. ఏ. పిడుగురాళ్ల శాఖ సభ్యులందరి కృషి, నిబద్ధత, ఐక్యతకు నిదర్శనం. మా శాఖను జాతీయ స్థాయిలో నిలబెట్టినందుకు సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు. అవార్డు గురించి : ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా మోడ్రన్ మెడిసిన్ సేవలు, సంఘ సేవ, మరియు నాయకత్వంలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన శాఖాధ్యక్షులకు ప్రదానం చేయబడుతుంది అని తెలిపారు.

# వర్క్ షాప్ ను వినియోగించు కోవాలి

## ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ

**ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు డిసెంబర్ 05 :**



సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించటానికి దోహదం చేసే వర్క్ షాపులను వినియోగించుకోవాలని ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ అన్నారు. శుక్రవారం పురుగుమందుల సూత్రీకరణ సాంకేతిక సంస్థ, హర్యానా వారి సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమైక్య గుంటూరు వారి ఆధ్వర్యంలో పాడేరు కేంద్రంగా వర్క్ షాప్ ను ఇంచార్జ జాయింట్ కలెక్టర్ ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ సందర్శించారు.
ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రైతులకు పంటలు నాశనం చేసే క్రిమి కీటకాలు నిరోధించుటకు ఎటువంటి మందులు వినియోగించాలో ఈ వర్క్ షాప్ ద్వారా తెలుసుకోవచ్చాన్నారు. పర్యావరణహితమైన ఔషధాలు స్థానికంగా లభించే మూడు పదార్థాలతో తయారుచేయు
పద్ధతులను నేర్చుకోవడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చాన్నారు. సేంద్రియ ఎరువులు మరియు క్రిమి కీటకాలను నిరోదించే పద్ధతులపై ప్రాముఖ్యతను వివరించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన పాడేరు మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ పూర్వ పెద్దల ఆహారం అలవాట్లను వివరిస్తూ నేటి తరం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు రైతులకు వివరిస్తూ ఇక్కడ పండించిన పంటలను సేంద్రియంగా పండించాలని రైతులకు సలహా ఇచ్చారు. తద్వారా మన ఆరోగ్య పరిస్థితిలను పునర్నిమానం చేసుకోగలమని వివరించారు. ఈ కార్యక్రమంలో 450 పైబడి రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఎస్ జిడిసి ఎఫ్ ఎల్ ఎండి డాక్టర్ అమరేంద్ర కుమార్, ఎఎస్ఆర్ జిల్లా డిఎహెచ్ఓ జయరాజు, గొర్రెలు సహకార సంఘాల చైర్మన్లు గంట శ్రీరామ్, మాన్యాల కృష్ణ, ఏడీ డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ వేణు మాదవ్, డాక్టర్ కిషోర్, వంట్లమామిడి డాక్టర్ రాజీవ్ కిషోర్, డోకుదారు పశువైద్య సహాయక అధికారి కె. సురేష్, ఏకలవ్య ఫౌండేషన్ సీఈవో మధుకర్, వాసన్ సంస్థ ప్రతినిధులు మరియు పశు సంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పప్పు శనగలు భూమి నుండి వచ్చే తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

## మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



పప్పు శనగ పూత మరియు పింజదశ సమయంలో భూమి నుండి వచ్చే తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. శుక్రవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రబీ సీజన్ నందు మండల వ్యాప్తంగా దాదాపు 6000 ఎకరాలలో పప్పు శనగ రైతులు సాగు చేశారని, ప్రస్తుతం ఎండు వేరకుండా తెగుళ్ల పంటను ఆశించి పంట మొత్తం పసుపు రంగులో మారి గుంపులు గుంపులుగా మొక్కలు చనిపోవడం జరుగుతుందని, దీని నివారణ కొరకు ప్రొపినెబ్ మందును (ఎంట్రకాల్) ఎకరాకు 400 గ్రాములు లేదా సాఫ్ 400 గ్రాములు లేదా కుప్రోఫిక్స్ ( కాపర్ సల్ఫేట్ 47.15 % ం మన్కోజేబ్ 30 % ) ఎకరాకు 400 గ్రాములు లేదా కోసైడ్ మందును ఎకరాకు 250 గ్రాములు లేదా ట్రైడియం మందును ఎకరాకు 200 మి. లీటర్లు లేదా టేబుకొనజోల్ అనే మందును ఎకరాకు 200 మి. లీటర్లు మొక్కల వేర్లు బాగా తడిచే విధంగా పిచికారీ చేసుకోవాలని ఆయన తెలియజేశారు. అదేవిధంగా ట్రైకోడర్మావీరిడే 2 కేజిలు ం సుడోమోనస్ 2 కిలోలు ఉదయాన్నే 10 కిలోల ఇసుకలో కలిపి చల్లుకోవడం ద్వారా కూడా వేరు కుళ్ళు తెగుళ్లను నివారించవచ్చని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. రైతులు ఈ మందులను వినియోగించడం ద్వారా వేరు కుళ్ళును పూర్తిగా నియంత్రించవచ్చని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## గోనెగండ్ల పట్టణంలో ఘనంగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం

**ఉదయం న్యూస్:- గోనెగండ్ల**



గోనెగండ్ల పట్టణం నందు హరిజన వాడ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు.గోనెగండ్ల పట్టణ అధ్యక్షులు మహల్ రహంతుల్ల మాట్లాడుతు.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ గారు పనిచేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి గారి సహకారంతో ప్రభుత్వ పాఠశాల్లో మౌళిక వసతులు కొరత లేదని, ఎన్నికల ముందు ఇచ్చిన తల్లికి వందనం హామీని నెరవేర్చి విద్యార్థుల తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు భరోసా కల్పించారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను పనికి తీసుకువెళ్లకుండా బడికి పంపించి వారి భవిష్యత్తు బాగుపడేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మహారాజ్,బేతల బడేసాబ్,పూజారి చంద్రశేఖర్, పోలకల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు....

## మాచవరం పంచాయతీ ఇంచార్జి సెక్రెటరీగా వెంకటేశ్వర్లు

**మాచవరం, ఉదయం న్యూస్, డిసెంబర్ 05 :**




పల్నాడు జిల్లా మండల కేంద్రమైన మాచవరం మేజర్ పంచాయతీ (సచివాలయం) ఇన్చార్జి సెక్రెటరీగా వంగపాటి వెంకటేశ్వర్లు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పనిచేసిన సెక్రటరీ సెలవు పెట్టడంతో వెంకటేశ్వర్లు ఈ బాధ్యతలు స్వీకరించారని సంబంధిత అధికారులు తెలిపారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు సందర్భంగా

**సీపీ ఆధ్వర్యంలో పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



గ్రామ పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పటిష్ట చర్యలు చేపట్టింది. శుక్రవారం నాడు కమిషనరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, కరీంనగర్ రూరల్, హుజురాబాద్ డివిజన్ లోని ఉన్నతాధికారులు, క్లస్టర్ ఇంచార్జిలు, రూట్ ఇంచార్జులు, గ్రామ పోలీసు అధికారులందరితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. ఎన్నికల బందోబస్తు ప్రణాళిక అమలుపై స్టేషన్ హౌస్ అధికారులకు ఎస్ హెచ్ఓఎస్, దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సందర్భంగా అధికారులు చేయవలసిన మరియు చేయకూడని పనుల గురించి చిన్న హ్యాండ్‌బుక్‌లెట్‌ను తయారు చేసి అందరికీ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ బుక్‌లెట్‌లో ఎన్నికల నియమావళి మరియు భద్రతా ప్రణాళికకు సంబంధించిన వివరాలు క్షుణ్ణంగా పొందుపరిచినట్లు సీపీ వెల్లడించారు.రూట్లు, క్లస్టర్ల విభజన మరియు సిబ్బంది మోహరింపు కమీషనరేట్ పరిధిలోని కరీంనగర్ రూరల్, హుజురాబాద్ డివిజన్లలోని 15 పోలీసు స్టేషన్ల పరిధిని పోలింగ్ కేంద్రాలకు అనుగుణంగా విభజించారు:రూట్ల సంఖ్య: 104క్లస్టర్ల సంఖ్య: 57క్లస్టర్ ఇంచార్జిలు: 83 మంది అధికారులుగ్రామ పోలీసు అధికారులు విపీఓఎస్: క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలు కవర్ అయ్యేలా మొత్తం 309 మందిని నియమించారు.బందోబస్తు పర్యవేక్షణ:ఎన్నికల ప్రారంభం అయ్యేవరకు క్షేత్రస్థాయిలో ?మొత్తం 508 మంది పోలీసు అధికారులు నిరంతరంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. పర్యవేక్షణ బాధ్యతలను ఉన్నతాధికారులకు అప్పగించారు:పర్యవేక్షణ ఏసీపీ స్థాయి,2 గురు ఏసీపీ స్థాయి అధికారులుపూర్తిస్థాయి పర్యవేక్షణ: 4 ఇన్‌స్పెక్టర్లుక్షేత్రస్థాయి పర్యవేక్షణ: 25 మంది ఇన్‌స్పెక్టర్లు మరియు స్టేషన్ల ఎస్సైలు,రౌడీ షీటర్లపై కఠిన చర్యలుశాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ఉండేందుకు, కమిషనరేట్ పరిధిలోని రౌడీ షీటర్ల బైండోవర్‌లను పూర్తిగా పూర్తి చేశామని సీపీ తెలిపారు. వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని సీపీ గౌష్ ఆలం గారు విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు,ఏసీపీ లు శ్రీనివాస్ జి. వేణుగోపాల్, వాసాల సతీష్ లతో పాటు ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు సిబ్బందిపాల్గొన్నారు.

## పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ కాశింవాలి...

**నందవరం(ఉదయం న్యూస్)**



మండలంలోని మాచాపురం గ్రామం నందు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్కూల్ హెచ్ఎం మరియు టీడీపీ కన్వీనర్ కాసింవలి వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి సహకారంతో ప్రభుత్వ పాఠశాల్లో మౌళిక వసతులు కొరత లేదని ఎన్నికల ముందు ఇచ్చిన తల్లికి వందనం హామీని నెరవేర్చి విద్యార్థుల తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా కల్పించారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను పనికి తీసుకువెళ్లకుండా బడికి పంపించి వారి భవిష్యత్తు బాగుపడేలా చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పదేసాబ్ పాఠశాల చైర్మన్ మునిస్వామి మరియు గ్రామ టిడిపి నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## కోటి సంతకాల సేకరణ అల్వాల

**ఉదయం న్యూస్:- గోనెగండ్ల**



ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త "ఎర్రకోట రాజీవ్ రెడ్డి" గారి, రాష్ట్ర కార్యదర్శి "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి" గారి ఆదేశాల మేరకు మరియు స్టేట్ వైఎస్ఆర్సిపి బిజినెస్ వింగ్ జాయింట్ సెక్రెటరీ ఆర్. ప్రమోద్ రెడ్డి, గోనెగండ్ల మండలం వైస్ ఎంపీపీ ఆర్. వెంకట్రాంరెడ్డి.. అదేశాల మేరకు గోనెగండ్ల మండలంలోని అల్వాల గ్రామంలో ప్రజలందరికీ అవగాహన కల్పిస్తూ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.లిఈ కార్యక్రమం ఆర్. ప్రమోద్ రెడ్డి, ఆర్. వెంకట్రా%శీ%మిరెడ్డి. గారి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గడప గడపకు వెళ్లి పీపీపీ విధానం వల్ల వచ్చే నష్టాలు, ప్రమాదాలు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు ఎదుర్కొనే కష్టాలను స్పష్టంగా వివరించారు.ప్రభుత్వ వైద్యం ప్రతి పౌరుడి హక్కు%ౌ% దాన్ని దూరం చేసే ఏ నిర్ణయం అయినా ప్రజల ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందనే విషయాన్ని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.అల్వాల గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి తమ సంతకాల ద్వారా ప్రజాపక్షం, వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండాలనే అభిప్రాయాన్ని బలంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, రంగన్న, దివాకర్, రాముడు, కర్రన్న, రంజాన్, నబి, శిఖమణి , మునిస్వామి, చాకలి గోపాల, మరియు గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# నిలిచిన నాడు నేడు పనుల్లో కదలిక వచ్చేనా

**మెగా పేరెంట్స్ మీటింగులలో ప్రతిబంధకాలుగా దర్శనమిస్తున్న అసంపూర్తి నిర్మాణాలు.**

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



శిరివెళ్ల : నాడు నేడు పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేస్తామని గత వైసిపి ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసి నిర్మాణాలను ప్రారంభించింది.
కార్పొరేట్ స్కూల్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలన్న సద్దుద్దేశంతో చేపట్టిన నాడు నేడు పనులు ఆచరణలో కొన్ని చోట్ల నిర్మాణాలు పూర్తి చేసుకోగా మరికొన్ని చోట్ల మాత్రం పూర్తిగా విఫలమైంది. శిథిలావస్థలో ఉన్న స్కూళ్లను పడగొట్టి. వాటి స్థానంలో అత్యాధునిక వసతుల కల్పిస్తామని ఊదరగొట్టిన పాలకులు నేడు అర్ధాంతరంగా నిలిచిపోయిన నిర్మాణాల పట్ల దృష్టి కేంద్రీకరించడం లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సైతం పేర్కొంటున్నారు. నాడు-నేడు పనులు 2021లో ప్రారంభించి అసంపూర్తిగా వదిలేసిన పనులలో ముఖ్యంగా శిరివెళ్ల మండలం గంగవరం గ్రామంలో ప్రధానంగా పేర్కొనవచ్చు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పనుల్లో మళ్లీ కదలిక వస్తుందన్న ఆశతో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఉపాధ్యాయులు ఎదురు చూశారు. కానీ ఇంతవరకు నిలిచిన పనుల్లో కదలిక రాలేదని పేర్కొంటున్నారు. పెండింగ్ లో ఉన్న స్కూల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నప్పటికి ప్రభుత్వము నుండి నిధులు విడుదల కావడం లేదని విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారు. నేడు మెగా పేరెంట్స్ డే కార్యక్రమం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పండుగ వాతావరణం లో జరుపుకుంటున్న నేపథ్యంలో అసంపూర్తిగా నిలిచిన నిర్మాణాలు ప్రతిబంధకాలుగా దర్శనమిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం మరియు నేడు 18 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో అసంపూర్తిగా నిలిచిన నాడు నేడు పనులను పట్టించుకోకపోవడం వల్ల నూతన నిర్మాణాలు కాస్త మొండి గోడలుగా దర్శనమిస్తూ ప్రభుత్వ పాఠశాలలో అనారోగ్యకర వాతావరణం పరిస్థితులు నెలకొన్నాయని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిలిచిన నిర్మాణాలపై దృష్టి కేంద్రీకరించి నాడు నేడు పనులకు నిధులు విడుదల చేసి నిర్మాణాలను పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు సూచిస్తున్నారు.

## వలస కూలీల పిల్లలను గుర్తించండి ప్రతి ఒక్కరిని బడిలో చేర్పించాలి:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




జిల్లావ్యాప్తంగా వలస కూలీలు, కార్మికుల పిల్లలను గుర్తించి వారిని ప్రత్యేక పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.
కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల విద్యాధికారులు, ఇటుక బట్టీలు, పరిశ్రమల యజమానులతో సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ. సాధారణంగా వలస కూలీలు ఎక్కువగా పనిచేసే చోటే వర్క్ సైట్ స్కూళ్లు ప్రారంభిస్తారని తెలిపారు. కానీ పిల్లలకు పాఠశాల వాతావరణం ఉండాలనే ఉద్దేశంతో వారి కుటుంబాలకు సమీపంగా ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక తరగతిలో బోధిస్తున్నామని అన్నారు.
ఇటుక బట్టీలు, పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలను గుర్తించి ఈ బడిలో చేర్పించాలని ఆదేశించారు. వారికి పోషకాహారం, దుస్తులు, పుస్తకాలు అందిస్తామని తెలిపారు. ఇటుక బట్టీల యజమానులు వారి సాయంగా పిల్లలకి రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.
గత ఏడాది సుమారు 500 మంది వలస కూలీల పిల్లలను ఈ పాఠశాలల్లో చేర్పించి విద్య అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఏడాది మరింత శ్రద్ధతో ప్రత్యేక పాఠశాలలపై దృష్టి పెట్టాలని అన్నారు.
ప్రత్యేక పాఠశాలల్లో చేరిన వలస కార్మికుల పిల్లలకి ఇంగ్లీషులో బోధించాలని సూచించారు. భవిష్యత్తులో వారికి చదువు పట్ల శ్రద్ధ పెరిగి ఎక్కడికి వెళ్ళినా చదువుకునే ఉత్సాహం ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు. బడి బయట ఉన్న పిల్లలను కూడా గుర్తించి బడిలో చేర్పించాలని అన్నారు. ఇప్పటికే 185 మంది పిల్లలను గుర్తించినట్లు విద్యాధికారులు తెలిపారు.
పదవ తరగతి విద్యార్థులపై దృష్టి పెట్టాలి:
పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి నూరు శాతం ఫలితాలు వచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మండల విద్యాధికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం:రవీంద్రారెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కాశి నాయన మండలం నరసాపురం లో జరిగిన మెగా పేరెంట్స్- టీచర్స్ మీట్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ఈ సమావేశాలను నిర్వహిస్తుందన్నారు. విద్యార్థుల బాగోగులపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఏ విధంగా శ్రద్ధ చూపుతోందో అనేదానికి ఈ కార్యక్రమమే నిదర్శనం అన్నారు.విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ ఉండడంతో ఎప్పటికప్పుడు నూతన వరవడితో ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉద్దేశంతో సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే అన్నారు.. విద్యార్థుల అభివృద్ధి కోసం తల్లికి వందనం, విద్యా కానుక, నాణ్యమైన భోజనం, మొదలైన సంక్షేమ అభివృద్ధి పథకాలను విద్యార్థుల కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కావున ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువుకొని గ్రామం, మండలం, జిల్లాకే కాకుండారాష్ట్రానికే మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.విద్యార్థులు పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

## ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ మండలంలోని మర్రిపల్లె గ్రామ పంచాయతీ ప్రాథమిక పాఠశాలలో ఈరోజు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం విజయవంతంగా జరిగింది.ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు స్కూల్ చైర్మన్ అయిన దండు శ్రీనివాసులు గారి ఆహ్వానం మేరకు, ఆళ్లగడ్డ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పత్తి పాపిరెడ్డి గారు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా పాపిరెడ్డి గారు పాఠశాల మేనేజ్మెంట్‌కు, విద్యార్థులకు, అలాగే తల్లిదండ్రులకు విలువైన సూచనలు అందిస్తూపిల్లల భవిష్యత్తు, విద్యా ప్రమాణాలు, పాఠశాల అభివృద్ధి వంటి అంశాలపై చక్కటి మార్గదర్శనం ఇచ్చారు.పాఠశాల అభివృద్ధి కోసం ఇలాంటి ఆత్మీయ సమావేశాలు మరింత ప్రయోజనకరమని అందరూ అభిప్రాయపడ్డారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0, 2.0 సమీక్ష సమావేశం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ టౌన్ వల్లెర వారి పల్లెలో ఉన్నటువంటి ప్రధానమంత్రి అర్బన్ హౌసింగ్ ఇళ్లను హౌసింగ్ పీడీ తో కలిసి బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి కే రితీష్ రెడ్డి గురువారం వాటి పురోగతి మౌలిక సదుపాయాలపై ఆరా తీయడం జరిగింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 కింద మంజూరైన 5600 ఇళ్ల నిర్మాణ పురోగతిలో ప్రస్తుతం కొన్ని ఇళ్ల పనులు బేస్మెంట్ దశలో, మరికొన్నివి గోడల వరకు, ఇంకొన్ని స్లాబ్ వరకు పూర్తి అయినట్లు పరిశీలించాను. పేదల సొంత ఇంటి కలను త్వరగా నిజం చేయాలి అనే లక్ష్యంతో, నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాను.కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని గుర్తుచేస్తూ, ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ?23 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపాను.అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కింద స్వంత భూమి కలిగిన వారికి మంజూరైన 1200 ఇళ్ల నిర్మాణం త్వరగా ప్రారంభం కావడానికి, వారికి పోజిషన్ సర్టిఫికెట్లు వెంటనే అందించాలని హౌసింగ్ పీడీ గారికి సూచించాను.బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ గారు కూడా ఈ సమీక్షలో పాల్గొని, పేదలకు ఇచ్చే ఇళ్ల పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పనులు త్వరగా పూర్తి చేసి త్వరలోనే ఇళ్లను అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడి రాజారాం గారు, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి గారు, మండల పార్టీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి గారు %బూదీ% డ్యాం చైర్మన్ ఈగ వెంకట రమణారెడ్డి గారు %ఐచీూఖీ% స్టేట్ సెక్రటరీ జగదేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ తో కలగిన విద్య ను అలవర్చుకోవాలి

**ఘనంగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ఎంపిడిఓ పుల్లయ్య,ఎంఈఓ రంగనాథ్, బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్**



**నందవరం(ఉదయం న్యూస్ )**

మండలం పరిధిలోని ముగతి గ్రామం లో ఉన్న ఎపి మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపాల్ చంద్రశేఖర్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరాయలు అధ్యక్షతన మెగా పేరెంట్స్ మీటింగ్–మెగా 3.0 కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ పుల్లయ్య,ఎంఈఓ 2 రంగనాథ్,టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్,ఎపి మోడల్ స్కూల్ చైర్మన్ రవి గౌడ్ లు పాల్గొన్నారు.కార్యక్రమంలో ముందుగా పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ వేర్ లో పాల్గొని శ్రద్దగా విన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల 2013 లో ఏర్పాటు చేయడం జరిగింది అప్పటి నుండి అత్యుత్తమ విద్యను విద్యార్థులకు అందిస్తూ పాఠశాల ముందుకు సాగుతుందని విద్యార్థులు క్రమశిక్షణతో కలగిన విద్య అలవర్చుకోవాలని అపుడే విద్యార్థులు బాగుపడుతారన్నారు.బాల్య వివాహాలు జరిగే ప్రాంతాలలో నందవరం మండలం కూడ ఉంది కాబట్టి బాల్య వివాహాలు అరికట్టాడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కల్లలు కనండివాటిని నిజం చేసుకోండి అన్నారు. పాఠశాల అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తుందని పాఠశాలలో దాదాపు 670 మంది విద్యార్థులు చదువుతున్నారనీ పాఠశాల దగ్గర నుండి ఎన్ హెచ్ 167 రోడ్డు వరకు గ్రావెల్ రోడ్డు వేయాలి కోరాగా త్వరలో వేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.పదవ తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక మొదలు పెట్టామని పదవ తరగతి వంద శాతం తీసుకోస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల సిబ్బంది,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఒకేసారి 4 స్పెషల్ స్కీమ్స్ ప్రకటించిన బ్యాంక్..



చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తున్నాయి. ఇటీవలి కాలంలో పలు బ్యాంకులు కొత్త స్కీమ్స్ కూడా తీసుకొస్తున్నాయి. వీటి కింద ఎక్కువ వడ్డీ రేట్లు అందిస్తున్నాయి. కిందటి రోజు ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒక స్పెషల్ డిపాజిట్ స్కీమ్ తీసుకురాగా.. ఇప్పుడు మరో బ్యాంకు కూడా అదే బాటలో పయనించింది. ఏకంగా 4 స్పెషల్ బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. గత కొంత కాలంగా చాలా బ్యాంకులు వడ్డీ రేట్లను ఎక్కువగా ఆఫర్ చేస్తుండటం ఒక కారణం కావొచ్చు. బ్యాంకుల్లో డిపాజిట్లపై వడ్డీ రేట్లను బట్టి గ్యారెంటీ రిటర్న్స్ ఆశించవచ్చు. ప్రభుత్వ బ్యాంకుల కంటే ప్రైవేట్ బ్యాంకులు వడ్డీ కాస్త ఎక్కువ ఇస్తాయి. అయితే ఇంకా స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఎక్కువగానే ఉంటుందని చెప్పొచ్చు. పలు బ్యాంకులు కొంతకాలంగా డిపాజిట్లకు సంబంధించి కొత్త స్కీమ్స్ ఆఫర్ చేస్తున్నాయి. అంటే నిర్దిష్ట కాల పరిమితితో ఎక్కువ వడ్డీ రేట్లు అందిస్తూ ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని తీసుకొస్తున్నాయి. ఇప్పుడు నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఒకేసారి 4 స్పెషల్ ఎఫ్‌డీ పథకాల్ని ప్రకటించింది. దీంతో ఇప్పుడు రెగ్యులర్ సిటిజెన్లకు అత్యధికంగా 8.50 శాతం వడ్డీ అందుతుండగా.. సీనియర్ సిటిజెన్లకు మాత్రం 9.25 శాతం వరకు వడ్డీ అందుతోంది. ఈ మేరకు ఈ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు అధికారిక ప్రకటన విడుదల చేసింది. 2024, మార్చి 18 నుంచే కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. గరిష్టంగా రూ. 5 కోట్ల వరకు డిపాజిట్ చేయొచ్చని వెల్లడించింది. కొత్త స్పెషల్ స్కీమ్స్ వివరాలు ఇప్పుడు చూద్దాం.

366 రోజుల నుంచి 1095 రోజుల స్పెషల్ డిపాజిట్లపై జనరల్ సిటిజెన్లకు 7.75 శాతం వడ్డీ అందిస్తుండగా.. సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 8.50 శాతం వడ్డీ వస్తోంది.

400 రోజుల టెన్యూర్‌తో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం తీసుకురాగా.. ఇక్కడ రెగ్యులర్ సిటిజెన్లకు 8.4 శాతం, సీనియర్ సిటిజెన్లకు 9.15 శాతం వడ్డీ అందుతోంది. 555 రోజుల స్పెషల్ డిపాజిట్‌పై వరుసగా వీరికి 8.50 శాతం, 9.25 శాతం చొప్పున వడ్డీ ఇస్తోంది బ్యాంకు. 1111 రోజుల స్పెషల్ టెన్యూర్ డిపాజిట్‌పైనా ఇంతే మొత్తం వడ్డీ అందిస్తుండటం గమనార్హం.

ఈ బ్యాంకులో సాధారణంగా 7 రోజుల నుంచి పదేళ్ల వ్యవధి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 3.25 శాతం నుంచి గరిష్టంగా 850 శాతం వరకు వడ్డీ ఇస్తోంది. ఇదే సీనియర్ సిటిజెన్ల విషయానికి వస్తే 4 శాతం నుంచి గరిష్టంగా 9.25 శాతం వరకు వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తోంది.

ఇతర స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల విషయానికి వస్తే శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రెగ్యులర్ సిటిజెన్స్‌కు 3.75 శాతం నుంచి 8.50 శాతంగా ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు 4 నుంచి 9.20 శాతంగా ఉంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రెగ్యులర్ సిటిజెన్లకు పైమాదిరిగానే ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 9 శాతం వడ్డీ వస్తోంది. సూర్యోదయ్ బ్యాంకులో రెగ్యులర్ సిటిజెన్లకు 4 నుంచి 9.01 శాతం, 4.40 శాతం నుంచి 9.25 శాతం వరకు వడ్డీ రేట్లు ఉన్నాయి.

# లక్షను రూ. 15 కోట్లు చేసిన స్టాక్ ఇది.. టార్గెట్ ప్రైస్ భారీగా పెంపు!



స్టాక్ మార్కెట్లలో షార్ట్ టర్మ్ కంటే దీర్ఘకాలంలో ఇన్వెస్టర్లు మంచి రిటర్న్స్ అందుకుంటారన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మనం అలాంటి ఒక స్టాక్ గురించే తెలుసుకుందాం. ఇక్కడ ముఖ్యంగా బోనస్ షేర్లతోనే ఇన్వెస్టర్ల పంట పండిందని చెప్పొచ్చు. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఐదు సార్లు బోనస్ షేర్లను ఇష్యూ చేయడం విశేషం. దీంతో పెట్టుబడిపై ఎన్నో రెట్ల రాబడి అందుకున్నారు. దీని గురించి చూద్దాం. మీరు స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారా? లాంగ్ టర్మ్ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ కేవలం స్టాక్ ధర పెరగడంతో మాత్రమే లాభం పొందదు. డివిడెండ్లు, బోనస్ షేర్లు, షేర్ల బైబ్యాక్, స్టాక్ స్ప్లిట్ వంటివి ఎన్నో ప్రభావితం చేస్తుంటాయి. దీంతో ఎలాంటి అదనపు పెట్టుబడి లేకుండానే అదిరిపోయే రిటర్న్స్ సొంతం చేసుకోవచ్చు. అందుకే దిగ్గజ పెట్టుబడిదారులు చాలా మంది కూడా స్టాను దీర్ఘకాలం హోల్డ్ చేయాలని చెబుతుంటారు. సక్సెస్ అయింది ఎక్కువగా అలాంటి వారే కావడం విశేషం. అలా దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో రిటర్న్స్ అందించిన స్టాక్స్‌లో ఒకదాని గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. అదే సంవర్ధన మదర్‌సన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్.

లాంగ్ టర్మ్ ఇన్వెస్టర్లకు ఇది ఏకంగా 1,38,900 శాతం రిటర్న్స్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ. 112 లెవెల్స్‌లో ఉంది. గత కొంత కాలంగా ఈ షేరు కాస్త ఒడుదొడుకులకు లోనైంది. అంతలా రిటర్న్స్ అందించలేదు. ఏడాదిలో 70 శాతం రిటర్న్స్ ఇచ్చినప్పటికీ సుదీర్ఘ కాలంలో మాత్రం భారీగా పెరిగింది. దీని మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 75.62 వేల కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట ధర రూ. 126.50 కాగా.. కనిష్ట ధర రూ. 111.40 గా ఉంది. షార్ట్ టర్మ్‌లో పెద్దగా రిటర్న్స్ అందించని ఈ స్టాక్ లాంగ్ టర్మ్‌లో ఇన్వెస్టర్ల పంట పండించింది. తలరాతనే మార్చేసింది. 1999లో ఈ స్టాక్ ధర పైసా కంటే తక్కువే. అంటే 25 ఏళ్ల కింద కిందట ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టి అలాగే హోల్డ్ చేసినట్లయితే ఆ పెట్టుబడి ఇప్పుడు రూ. 15 కోట్లకు చేరింది.

5 సార్లు బోనస్ షేర్లు.. రెండు దశాబ్దాల వ్యవధిలో ఈ కంపెనీ ఏకంగా 5 సార్లు బోనస్ షేర్లను ప్రకటించింది. ప్రతిసారీ 1:2 రేషియోలో అంటే ఇన్వెస్టర్ దగ్గర ఉన్న ప్రతీ 2 షేర్లకు అదనంగా ఒక షేరు ఉచితంగా వచ్చి చేరింది. ఇలా మొత్తం 5 సార్లు ఇన్వెస్టర్లు ఫ్రీ షేర్లు పొందారు. మొదటగా 2012లో బోనస్ షేర్లు ప్రకటించగా.. తర్వాత మరో 4 సార్లు ఆఫర్ చేసింది. దీంతో షేర్ల సంఖ్య విపరీతంగా పెరిగిందని చెప్పొచ్చు. మదర్‌సన్ స్టాక్ రానున్న రోజుల్లో కూడా ముందుకు దూసుకెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రముఖ బ్రోకరేజీ సంస్థ ప్రభుదాస్ లీలాధర్ ఈ స్టాక్ బుల్లిష్ జోన్‌లో ఉన్నట్లు చెబుతోంది. స్టాక్ రేటింగ్ పెంచింది. బై కాల్ ఇచ్చి టార్గెట్ ప్రైస్‌ను రూ. 150 గా పేర్కొంది. ప్రస్తుత ధరతో పోలిస్తే ఇది దాదాపు 30 శాతం ఎక్కువే. ఇటీవల డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఈ కంపెనీ ఏకీకృత ప్రాతిపదికన రూ. 25,752. 26 కోట్ల నికర ఆదాయాన్ని ప్రకటించింది. నికర లాభం రూ. 570 కోట్లుగా నమోదైంది.

# రూ.1 లక్షకు ఎంతొస్తుంది? పన్ను ఆదాకు ఏది బెస్ట్?



మీరు పన్ను ఆదా కోసం పెట్టుబడి పెట్టాలనుకుంటు న్నారా? మార్చి 31వ తేదీలోపు పూర్తి చేయండి. అలాగే కేంద్ర పథకం నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ ఎన్ఎస్‌సీ, 5 ఏళ్ల ట్యాక్స్ సేవింగ్ ఫిక్స్‌డ్ డిపాజిట్.. ఈ రెండింటిలో ఏది బెటర్? రూ.1 లక్ష డిపాజిట్ పై ఎందులో ఎంతొస్తుంది? ట్యాక్స్ బెనిఫిట్స్ ఎలా ఉన్నాయి.. అనేది తెలుసుకుందాం. పన్ను ఆదా పెట్టుబడుల కోసం చాలా రకాల మార్గాలు ఉన్నాయి. అందులో చాలా పాపులర్ అయినవి కేంద్ర పథకం నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్, 5 ఏళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్. ఈ రెండింటిలో పన్ను ఆదా బెనిఫిట్స్ తో పాటు ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, ఈ రెండింటిని పోల్చి చూసినప్పుడు ఎందులో ఎక్కువ లాభం? ఈ రెండు పథకాల ప్రయోజనాలు, పరిమితుల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఈ స్కీమ్స్‌లో రూ.1 లక్ష డిపాజిట్ చేస్తే ఎంత లాభం ఉంటుంది? నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ స్కీమ్‌లో ప్రస్తుతం 6.8 శాతం వడ్డీ రేటు వస్తోంది. ప్రతి ఏటా కంపౌండింగ్ బెనిఫిట్స్ లభిస్తాయి. అదే ట్యాక్స్ సేవింగ్స్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయానికి వస్తే వడ్డీ రేట్లు బ్యాంకులను బట్టి 6 శాతం నుంచి 8 శాతం వరకు ఉన్నాయి. ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ జమ చేస్తారు. ఎఫ్‌డీ రేట్లు ముందుగా ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తాయి. ఎన్ఎస్‌సీ పెట్టుబడులు సెక్షన్ 80సీ పరిధిలోకి వస్తాయి. దీంతో రూ.1.5 లక్షల వరకు పన్ను ఆదా చేసుకోవచ్చు. ఇది ఓవరాల్ రిటర్న్స్ ని పెంచుతుంది. మరోవైపు.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ అనేది ట్యాక్స్ పరిధిలోకి వస్తుందని గుర్తుంచుకోవాలి. రూ. 40 వేల వడ్డీ లిమిట్ దాటితో 10 శాతం టీడీఎస్ కట్ అవుతుంది. ఇది సీనియర్ సిటిజన్లకు రూ.50 వేలుగా ఉంటుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపైనా రూ.1.5 లక్షల వరకు పన్ను బెనిఫిట్స్ పొందవచ్చు. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్‌లో కనీసం రూ.100 నుంచి పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్ఠ పరిమితి అంటూ ఏమీ లేదు. 5 ఏళ్ల ఫిక్స్‌డి డిపాజిట్లలో బ్యాంకులను బట్టి పెట్టుబడి లిమిట్ మారుతుంటుంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ స్కీమ్ లో 5 ఏళ్ల లాకిని పీరియడ్ ఉంటుంది. ప్రత్యేక సందర్భాల్లో ప్రీమెచ్యూర్ చేస్తే పెనాల్టీలు కట్టాలి. ఎఫ్‌డీలు సైతం 5 ఏళ్ల లాకిన్ పీరియడ్ ఉంటుంది. అయితే, కొన్ని బ్యాంకులు ప్రీమెచ్యూర్ విత్ డ్రా ఆప్షన్ అందిస్తున్నాయి. అయితే పెనాల్టీలు ఉంటాయి. ఈ రెండు పథకాలు చాలా తక్కువ రిస్క్ ఉండే పథకాలు. ఎన్ఎస్‌సీ స్కీమ్ కి కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉంటుంది. అలాగే డిపాజిట్లకు రూ.5 లక్షల వరకు ఇన్సూరెన్స్ కవరేజీ ఉంటుంది.

# వెంటనే పూర్తి చేయాలని ఆదేశం!

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొన్ని ఎంపిక చేసిన బ్యాంకులకు తీవ్ర హెచ్చరికలు చేసింది. సైబర్ దాడులు జరిగేందుకు అవకాశం ఉందని, అలాంటి రిస్క్‌లను ఎదుర్కొనేందుకు సెక్యూరిటీని తీవ్రతరం చేయాలని ఆదేశించింది. సీఎస్ఐటీఈ ప్రత్యేక తనిఖీల్లో లోపాలు గుర్తించినట్లు వెల్లడించింది. బ్యాంకుల పని తీరు, వాటి భద్రతపై ఎప్పటికప్పుడు నిఘా వేస్తుంది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. మార్గదర్శకాలను ఉల్లంఘించిన బ్యాంకులపై చర్యలు తీసుకోవడంతో పాటు సైబర్ దాడుల వంటి రిస్కులు ఎక్కువగా ఉన్న వాటిని హెచ్చరిస్తుంది. తాజాగా అలాంటి హెచ్చరికలే చేసింది. కొన్ని బ్యాంకులకు తీవ్రమైన సైబర్ దాడుల ముప్పు పొంచి ఉన్నట్లు హెచ్చరికలు చేసిందని ఇండస్ట్రీ వర్గాలు తెలిపాయి. వాటిని ఎదుర్కొనేందుకు వెంటనే సెక్యూరిటీని బలోపేతం చేసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నాయి. ఈ మేరకు సైబర్ సెక్యూరిటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎక్జామినేషన్ సిఫార్సుల మేరకు బ్యాంకులకు హెచ్చరికలు పంపించింది రిజర్వ్ బ్యాంక్. తమ తనిఖీల్లో లోపాలు గుర్తించిన ప్రతి చోటా ఆర్‌బీఐ యాక్షన్ పాయింట్లను కూడా అందించింది.

సీఎస్ఐటీఈ అనేది ఆర్‌బీఐకి అనుబంధంగా పని చేస్తుంది. విపత్తులను ఎదుర్కొనేందుకు బ్యాంకుల సన్నద్ధత, ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ ప్లాట్ ఫామ్స్ సామర్థ్యాలు, మోసాలను గుర్తించే సామర్థ్యం వంటి వివిధ రకాల బ్యాంకుల సామర్థ్యాలను అంచనా వేసేందుకు సహాయం చేస్తుంది. అన్ని బ్యాంకుల ఐటీ సిస్టమ్స్ లో లోతైనా పరిశీలన చేస్తుంది ఈ పర్యవేక్షణ బృందాలు. గ్రే ప్రాంతాలను గుర్తించి తీసుకువాల్సిన చర్యలను సూచిస్తాయి. అయితే, సాధారణంగా రిజర్వ్ బ్యాంక్ ప్రతి ఏటా నిర్వహించిన యాన్యువల్ రిస్క్ అసెస్మెంట్ తనిఖీలకు సీఎస్ఐటీఈ అనేది వేరుగా ఉంటుంది. బ్యాంకులపై నిఘా పెంచే క్రమంలో ఈ సెబర్ సెక్యూరిటీ ఫ్రేమ్ వర్క్ ప్రారంభించింది ఆర్‌బీఐ. 'బ్యాంకుల్లోని సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాల్లో ఉన్న లోపాలను గుర్తించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ సారి ఎక్కడ చర్యలు తీసుకోవాలో సూచిస్తూ కొన్ని యాక్షన్ పాయింట్లు అందించింది. ' అని ఓ బ్యాంక్ పేర్కొన్నట్లు మనీకంట్రోల్ పేర్కొంది. ఈ విషయంపై ఆర్‌బీఐకి ఇ-మెయిల్ పంపించగా ఎలాంటి సమాధానం రాలేదని తన కథనంలో పేర్కొంది. మరోవైపు.. ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ టి.రాబి శంకర్ ఫిబ్రవరి 9 వ తేదీన కీలక వ్యాఖ్యలు చేశారు. బ్యాంకింగ్ సెక్టార్ సరికొత్త సైబర్ సెక్యూరిటీ రిస్క్‌లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కస్టమర్ల సౌకర్యం సహా ఇతర అంశాలపై ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని, దాంతో పాటు మెరుగైన సౌకర్యాలను అందించాలన్నారు. ఈ మేరకు ముంబైలో జరిగిన 19 వ బ్యాంకింగ్ టెక్నాలజీ కాన్ఫరెన్స్ లో పేర్కొన్నారు. బ్యాంకులు తమ సెక్యూరిటీ వ్యవస్థలను బలోపేతం చేసుకోవాలని, లోపాలు గుర్తించిన వాటిని సరి చేసుకోవాలన్నారు.

# అడుగు దూరంలో మూడో ప్రపంచ యుద్ధం..



ఉక్రెయిన్‌తో గత రెండు సంవత్సరాలుగా యుద్ధం చేస్తోన్న రష్యా.. తన పంతం నెగ్గించుకునేందుకు ఎంతటి సాహసానికైనా వెనుకాడబోమని అంటోంది. ఆ దేశ అధ్యక్షుడు పుతిన్.. పలుసార్లు అణు యుద్ధం గురించి కూడా హెచ్చరించారు. ఉక్రెయిన్‌కు నాటో బలగాలు సాయం చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్యా, అమెరికా నేతృత్వంలోని నాటో కూటమి మధ్య ఘర్షణ తలెత్తితే అది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందని పుతిన్ అన్నారు. అయితే, దీన్ని ఎవరూ కోరుకోవడం లేదని తెలిపారు. నాటో దళాలు ఇప్పటికే ఉక్రెయిన్‌లో ఉన్నాయని చెప్పారు. మూడో ప్రపంచ యుద్ధం అడుగు దూరంలో ఉందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ దేశాలను హెచ్చరించిన పుతిన్.. అమెరికా నేతృత్వంలోని నాటో సైనిక కూటమి, రష్యా మధ్య ప్రత్యక్ష వైరుధ్యం అంటే మూడో ప్రపంచ యుద్ధానికి ఒక అడుగు దూరంలో ఉందని, అయితే అలాంటి దృశ్యాన్ని ఎవరూ కోరుకోవడం లేదని ఆయన అన్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధంతో రష్యా, పశ్చిమ దేశాల మధ్య సంబంధాలు 1962లో క్యూబా సంక్షోభం తర్వాత అత్యంత దారుణంగా దెబ్బతిన్నాయి. పుతిన్ తరుచూ అణు యుద్ధం గురించి హెచ్చరించినా కానీ ఉక్రెయిన్‌లో అణ్వాయుధాలను ఉపయోగించాల్సిన అవసరం తనకు ఎప్పుడూ కలగలేదని చెప్పారు.రాబోయే రోజుల్లో ఉక్రెయిన్‌లో నాటో సైనిక దళాలను మోహరించడాన్ని తాను తోసిపుచ్చలేనని గత నెలలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ వ్యాఖ్యానించారు. వీటిని తూర్పు ఐరోపాలోని పలు దేశాలు ఖండించాయి. ఈ క్రమంలో మెక్రాన్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. రష్యా, నాటో బలగాల మధ్య యుద్ధ ముప్పు గురించి రాయిటర్స్ అడిగిన ప్రశ్నలకు పుతిన్ పై విధంగా స్పందించారు. ఆధునిక ప్రపంచంలో ఏదైనా సాధ్యమే అని ఆయన బదులిచ్చారు. 'ఇది పూర్తి స్థాయి మూడో ప్రపంచ యుద్ధం.. ఒక అడుగు దూరంలో ఉంటుందని అందరికీ స్పష్టత ఉంది.. దీని గురించి ఎవరికీ ఆసక్తి లేదని నేను భావిస్తున్నాను' అని రష్యా చరిత్రలో అతిపెద్ద విజయం సాధించిన తర్వాత పుతిన్ విలేకరులతో అన్నారు. అయితే, ఉక్రెయిన్‌లో నాటో సైనిక సిబ్బంది ఇప్పటికే ఉన్నారని, రష్యా యుద్ధభూమిలో ఇంగ్లీష్, ఫ్రెంచ్ రెండింటినీ మాట్లాడిందని పుతిన్ తెలిపారు. 'ఇందులో మొదట వారికి ఎటువంటి మంచి జరగడం లేదు.. ఎందుకంటే వారు అక్కడ పెద్ద సంఖ్యలో చనిపోతున్నారు' అని పేర్కొన్నారు.

ఇక, మార్చి 15 నుంచి 17 మధ్య రష్యా ఎన్నికల సమయంలో ఉక్రెయిన్ దాడులను తీవ్రతరం చేసింది. సరిహద్దు ప్రాంతాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించింది. ఉక్రెయిన్‌లోని ఖార్కివ్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడం అవసరమని మీరు భావిస్తున్నారా? అని అడిగిన ప్రశ్నకు పుతిన్.. దాడులు ఇలాగే కొనసాగితే తమ భూభాగాన్ని రక్షించడానికి రష్యా మరింత ఉక్రేనియన్ భూభాగం నుంచి బఫర్ జోన్‌ను సృష్టిస్తుందని చెప్పారు.

'ఈ రోజు జరుగుతున్న విషాద సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, కీవ్ పాలనలోని భూభాగాల్లో ఒక నిర్దిష్ట 'శానిటరీ జోన్'ని సృష్టించడానికి మేము ఏదో ఒక సమయంలో బలవంతపు చర్యలు చేపడతాం' అని పుతిన్ అన్నారు. అయితే, దీనికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించడానికి నిరాకరించిన పుతిన్.. అటువంటి జోన్ రష్యన్ భూభాగాన్ని చేరుకోకుండా విదేశీ ఆయుధాలను నిరోధించడానికి తగినంత పెద్దదిగా ఉండాలని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని తీవ్రతరం చేయడాన్ని మెక్రాన్ ఆపివేసి.. శాంతి స్థాపనలో కీలక పాత్ర పోషించాలని తాను కోరుకుంటున్నానని పుతిన్ అన్నారు.. 'నేను పదే పదే చెబుతున్నాను.. నేను మళ్లీ అదే చెబుతాను.. మేము శాంతి చర్చల కోసం ఉన్నాం.. కానీ శత్రువుల తూటాలు అయిపోతున్నందున కాదు' అని రష్యా అధ్యక్షుడు ఉద్ఘాటించారు.

# సార్వత్రిక ఎన్నికల వేళ ఈసీ సంచలన నిర్ణయం..

## 6 రాష్ట్రాల హోం సెక్రటరీల తొలగింపు.. డీజీపీ కూడా!




లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసుకుంది. 6 రాష్ట్రాలకు చెందిన హోం శాఖ సెక్రటరీలను తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే ఓ రాష్ట్ర డీజీపీని కూడా విధుల నుంచి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల విడుదల చేసింది. ఈ క్రమంలోనే దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శు లను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే బెంగాల్ పోలీస్ బాస్‌ను పక్కన పెడుతూ సంచలన ఉత్తర్వులు వెలువరించింది.

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గుజరాత్, ఉత్తరప్రదేశ్, బీహార్, జారండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ హోం శాఖ కార్యదర్శులను ఎన్నికల సంఘం తొలగిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది.

అలాగే మిజోరం, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాల్లోని సీనియర్ అధికారులపై కూడా వేటు పడింది. మరోవైపు.. పశ్చిమ బెంగాల్ డీజీపీ రాజీవ్ కుమార్‌ను కూడా విధుల నుంచి ఎన్నికల సంఘం తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక ఈసీ తొలిసారి చర్యలు తీసుకుంది. బృహన్ ముంబై కార్పొరేషన్ అధికారులపైనా కూడా ఈసీ వేటు వేసింది. బీఎంసీ కమిషనర్, అదనపు, డిప్యూటీ కమిషనర్లను ఈసీ తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

> **సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల విడుదల చేసింది. ఈ క్రమంలోనే దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శు లను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే బెంగాల్ పోలీస్ బాస్‌ను పక్కన పెడుతూ సంచలన ఉత్తర్వులు వెలువరించింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.**

# నన్ను ఇంకేమీ మాట్లాడనివ్వకండి.. లాయర్‌కు సీజేఐ వార్నింగ్



ఎన్నికల బాండ్ల పథకం రద్దుచేసిన సర్వోన్నత న్యాయస్థానం.. ఆ వివరాలను బహిర్గతం చేయాలని ఎస్బీఐ, ఈసీలకు స్పష్టం చేసింది. దీంతో గతవారం ఎస్బీఐ వివరాలను అందజేయగా... ఈసీ వెబ్‌సైట్‌లో వాటిని ఉంచింది. ఈ నేపథ్యంలో డేటా అసంపూర్తిగా ఉందని మరో వ్యాజ్యం సుప్రీంకోర్టులో దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన రాజ్యాంగ ధర్మాసనం.. మరో నాలుగు రోజుల్లో మొత్తం డేటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. దీనిపై విచారణ సమయంలో అనుకోని సంఘటన జరిగింది.ఎన్నికల బాండ్ల అంశంపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ లాయర్ అదిశ్ అగర్వాల్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల బాండ్ల పథకం రద్దుకు సంబంధించిన తీర్పుపై సుమోటోగా సమీక్ష చేయాలని లాయర్ అదీశ్ అగర్వాల్ కోరడంతో చీఫ్ జస్టిస్ తీవ్రంగా స్పందించారు. 'మీరు సీనియర్ న్యాయవాది మాత్రమే కాదు ఎస్సీబీఏ అధ్యక్షుడు. నా సుమోటో అధికారాలను ప్రశిస్తూ లేఖ రాశారు. ఇవన్నీ ప్రచారానికి సంబంధించిన అంశాలు.. మేము దీనిలో భాగం కాలేం.. నన్ను ఇంకేమీ మాట్లాడనివ్వద్దు.. ఇది అసహ్యంగా ఉంటుంది' వార్నింగ్ ఇచ్చారు. అలాగే, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సైతం అగర్వాల్ అభ్యర్థనను తప్పుబట్టారు. మేము దీనికి మద్దతు ఇవ్వబోమని వ్యాఖ్యానించారు. ఎన్నికల బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిలిపివేయాలంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆయన రాసిన లేఖ తీవ్ర గందరగోళం సృష్టించింది. అగర్వాల్ లేఖతో తమకు ఎలాంటి సంబంధం లేదని, అది ఆయన వ్యక్తిగత అభిప్రాయమని బార్ అసోసియేషన్ ప్రకటన చేసింది. రాష్ట్రపతికి లేఖ రాసేందుకు తాము అగర్వాలకు అధికారం ఇవ్వలేదని స్పష్టం చేసింది. 'ఆల్ ఇండియా బార్ అసోసియేషన్ ఛైర్మన్ హోదాలో అగర్వాల్ ఈ లేఖ రాసినట్లు కన్పిస్తోంది.. అయితే కమిటీ సభ్యులు ఆయనకు అలా లేఖ రాసే అధికారం ఇవ్వలేదు.. అంతేకాక ఆ లేఖలో ఆయన వ్యక్తం చేసిన అభిప్రాయాలను వారెవ్వరూ సమర్థించడం లేదు... అగర్వాల్ చర్య, ఆయన రాసిన లేఖలోని వివరాలు సుప్రీంకోర్టు అధికారానికి భంగకరంగా ఉన్నాయి.. ఈ చర్యను తాము నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నాం'బార్ అసోసియేషన్ తీర్మానం చేసింది. ఇక, రాష్ట్రపతికి అగర్వాల్ రాసిన లేఖలో 'రాజ్యాంగపరమైన ప్రతిష్టంభనను కలిగించే విధంగా తీర్పులు వెలువరించడానికి సుప్రీంకోర్టును అనుమతించకూడదు. పార్లమెంట్ ఔన్నత్యాన్ని దెబ్బతీసే విధంగా తీర్పులు ఇవ్వడాన్ని అనుమతించకూడదు... చట్టసభలో ప్రజాప్రతినిధులందరూ కలిసి తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా తీర్పులు ఇవ్వడాన్ని అనుమతించరాదు.. రాజకీయ పార్టీల పనితీరును ప్రశ్నించేలా తీర్పులు ఇవ్వకూడదు' అని ఆయన అభిప్రాయపడ్డారు. 'వివిధ రాజకీయ పార్టీలకు సహకరించిన సంస్థల పేర్లను బహిర్గతం చేయడం వల్ల కార్పొరేట్లు బలిపశువులవుతారు... తీర్పును అనుసరించి మొత్తం సమాచారాన్ని విడుదల చేస్తే, అంతర్జాతీయ వేదికలపై మనదేశం ఖ్యాతి దెబ్బతింటుంది' అని వ్యాఖ్యానించారు.

# మెడ నల్లగా మారిందా..



చాలా మందికి ముఖం తెల్లగా ఉన్నా మెడ మాత్రం నల్లగా ఉంటుంది. దీనికి చాలానే కారణాలు ఉన్నాయి. మరి ఈ సమస్య తగ్గడానికి కొన్ని టిప్స్ హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి.

మెడ నల్లగా మారిందా.. వీటిని రాస్తే మెరిసిపోతుంది.. సెల్ఫ్ కేర్ అనేది చాలా ముఖ్యం. మన బాడీలోని ప్రతి అవయవసం అందంగా, శుభ్రంగా ఉండాలని కోరుకుంటాం. ముఖం దగ్గర్నుంచి పాదాల వరకూ ప్రతి అవయవం కూడా బ్యూటీఫుల్‌గా మెరవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. ఈ నేపథ్యంలో అందరూ ముఖ సౌందర్యాన్ని కాపాడుకుంటారు. కానీ, మెడ భాగాన్ని నిర్లక్ష్యం చేస్తారు. దీంతో ముఖం మెరిసినట్లుగా మెడ అందంగా ఉండదు. దీనికి కూడా కొన్ని టిప్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి.

ఆపిల్ సైడర్ వెనిగర్.. చర్మంలో పీహెచ్ స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు చర్మం నల్లగా మారుతుంది. అలాంటి సమస్యకి ఆపిల్ సైడర్ వెనిగర్ చక్కగా హెల్ప్ చేస్తుంది. ఇది మీ చర్మంలోని మృతకణాలను దూరం చేసి సహజ మెరుపుని అందిస్తుంది.

దీనికోసం మీరు రెండు టేబుల్ స్పూన్ల యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకుని నాలుగు టేబుల్ స్పూన్ల నీటిలో వేసి బాగా కలపాలి. తర్వాత ఓ కాటన్ బాల్ తీసుకుని అందులో ముంచి మెడ భాగంలో అప్లై చేయండి. 10 నిమిషాల పాటు అలానే ఉంచి తర్వాత క్లీన్ చేయాలి. దీంతో సమస్య తగ్గిపోతుంది.

బంగాళాదుంప.. బంగాళదుంపల్లోనూ బ్లీచింగ్ లక్షణాలు ఉన్నాయి. ఇవి మీ చర్మ రంగుని మెరిపిస్తుంది. మెడపై మచ్చలు, మొటిమలు ఉన్నా దీనిని వాడొచ్చు.

ఏం చేయాలంటే.. ముందుగా బంగాళాదుంప తీసుకుని బాగా కడిగి క్లీన్ చేయాలి. దీనిని చక్కగా తురిమి రసం తీయాలి. ఇప్పుడు కాటన్ బాల్ తీసుకుని అందులో ముంచి మెడకి అప్లై చేయాలి. తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయాలి.

# జుట్టు పెరగాలంటే ఈ ఆయిల్స్‌తో మసాజ్...



జుట్టు బలహీనంగా మారితేనే జుట్టు చిట్లిపోతుంది. అదే విధంగా స్కాల్ప్ హెల్దీగా ఉంటేనే జుట్టు పొడుగ్గా, ఆరోగ్యంగా మెరుగ్గా అవుతుంది. అయితే, జుట్టుని కొన్ని ఆయిల్స్‌తో మసాజ్ చేస్తే జుట్టు బలంగా పెరిగి హెల్దీ, షైనీగా ఉంటుంది. అలాంటి కొన్ని ఆయిల్స్ గురించి తెలుసుకుందాం.



ఉసిరి నూనె.. ఈ ఆయిల్ ఆయుర్వేద పరంగా చాలా మంచిది జుట్టుని కండీషనింగ్ చేయడంలో ఈ నూనె పని చేస్తుంది. దీంతో జుట్టు ఒత్తుగా, పొడుగ్గా పెరుగుతుంది. గ్రే హెయిర్‌ని దూరం చేయడంలో హెల్ప్ చేస్తుంది.



ఆర్గాన్ ఆయిల్.. ఆర్గాన్ ఆయిల్ ఎక్కువ ధర అయినప్పటికీ జుట్టు పెరుగుదలకి అవసరమైన పోషకాలను కలిగి ఉంటుంది. ఇందులో ఎక్కువగా విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్స్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉన్నాయని ఇవి జుట్టు పెరుగుదలకి సహజ కండీషనర్‌గా పనిచేస్తుంది.



బాదం నూనె.. బాదం నూనె కాస్తా ధర ఎక్కువే అయినప్పటికీ.. కొబ్బరి నూనె కంటే కాస్తా మందంగా ఉంటుంది. జుట్టు పెరుగుదలని పెంచుతుంది. ఈ ఆయిల్‌లో విటమిన్స్ బి, కె, ఇలు ఉన్నాయి. జుట్టు హెల్త్‌ని కాపాడేందుకు ఈ ఆయిల్ చాలా ముఖ్యం. విటమిన్ ఇ ట్యాబ్లెట్స్ వాడేవారికి జుట్టు స్పీడ్‌గా పెరుగుతుంది. అదే విధంగా ఈ ఆయిల్ వాడినప్పటికీ మంచి బెనిఫిట్స్ ఉంటాయి.

ఆవ నూనె.. స్కాల్ప్ హెల్త్ కోసం ఆవాల నూనె బాగా హెల్ప్ చేస్తుంది. దీని వాసన అంతగా బాగోదు. ఇది చలికాలంలో చాలా బెస్ట్ అని చెప్పొచ్చు. వేడిని ప్రేరేపించి సర్క్యులేషన్ పెంచుతుంది. జుట్టుని బలంగా, ఆరోగ్యంగా మార్చగలదు.



ఆలివ్ ఆయిల్.. ఆలివ్ ఆయిల్‌లో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, ఫాస్పరస్, ఐరన్, మెగ్నీషియం, జింక్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది స్కాల్ప్‌ని క్లీన్ చేసి హెయిర్‌ని సాఫ్ట్‌గా చేస్తుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుని తగ్గిస్తాయి. వెంట్రుకల్ని మెరిసేలా చేయడంలో ఈ ఆయిల్ బాగా హెల్ప్ చేస్తుంది.



కొబ్బరినూనె.. మొదట్నుంచీ జుట్టుకి అప్లై చేసే ఆయిల్‌లో కొబ్బరినూనె ముందుంటుంది. కొబ్బరినూనెలో ఫ్యాటీ యాసిడ్ లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జుట్టుని హెల్దీగా చేస్తుంది. దెబ్బతిన్న జుట్టుని హెల్దీగా చేస్తుంది.



ఇది మందంగా ఉండకుండా తేలిగ్గా ఉండి స్కాల్ప్‌లోకి తీసుకెళు_ంది. కాబట్టి, హెల్దీగా చేయడంలో ఈ ఆయిల్ బాగా పనిచేస్తుంది.

మసాజ్ చేయడం ఎలా.. జుట్టుకి ఆయిల్ మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది. జుట్టు పెరుగుదలని పెంచుతుంది. దీని వల్ల చుండ్రు తగ్గుతుంది. ఎలా అప్లై చేయాలంటే.. ముందుగా చిక్కులే కుండా దువ్వండి, తలకి నూనె రాయండి, మసాజ్ చేయడం వల్ల జుట్టు ఆరోగ్యానికి హెల్ప్ చేస్తుంది. తర్వాత జుట్టుకి మొత్తం అప్లై చేయండి. టవల్, షవర్ క్యాప్‌తో కవర్ చేసి 2 గంటలు, రాత్రంతా అలానే వదిలేయాలి. మరుసటి రోజు షాంపూ చేయండి.













# మార్నింగ్ తినకూడని ఫుడ్స్..

మన మార్నింగ్ ఎంత హెల్దీగా స్టార్ట్ అయితే, డే మొత్తం కూడా అంతే హెల్దీగా ఉంటుంది. అందుకోసం ఉదయాన్నే కొన్ని ఫుడ్స్‌ని అవాయిడ్ చేయడం మంచిది.

మనం ఉదయాన్నే హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. అప్పుడే పనిచేయడానికి కావాల్సినంత శక్తి, పోషకాలు మనకి లభిస్తాయి. కొంతమంది కొన్ని ఫుడ్స్‌ని హెల్దీగా అనుకుంటారు. వీటిని బిస్కెట్స్, బ్రెడ్స్.. మరికొంతమంది బిస్కెట్స్, బ్రెడ్స్ తింటారు. ఇది కూడా మంచిది కాదు. దీని వల్ల శక్తి తగ్గుతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ వస్తుంది. దీని వల్ల బిస్కెట్స్, బ్రెడ్స్ తింటే తలనొప్పి కూడా పెరుగుతుంది. దీని వల్ల ఉదయాన్నే శక్తి తగ్గడంతో పాటు అసిడిటీ సమస్యలొస్తాయి.

పాన్ కేక్.. కొంతమంది ఉదయాన్నే పాన్ కేక్స్ తింటారు. చాలా మంది పాన్ కేక్స్ తయారు చేస్తారు. ఎందుకంటే, అవి త్వరగా చేస్తాం. త్వరగానే జీర్ణమవుతాయి. వీటిని తింటే శక్తి తగ్గుతుంది. వీటిని తినగానే ఇంకా స్వీట్ క్రేవింగ్స్ పెరుగుతాయి. కాబట్టి, వీటిని తినకపోవడమే మంచిది.

జ్యూస్.. కొంతమంది టీ బదులు జ్యూసెస్ తాగుతారు. ఇది కూడా మంచిది పద్ధతి కాదు. జ్యూస్ చేసేటప్పుడు అందులో పీచు తగ్గిపోతుంది. ఇది రక్తంలో చక్కెర పరిమాణాన్ని పెంచుతుంది. మీరు షుగర్ వేయకపోయినా.. దీని వల్ల బాడీలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్‌కి ఇది మంచిది కాదు. కాబట్టి, పండ్లని జ్యూస్ చేయకుండా అలానే తినాలి. ఇది కూడా ఏదైనా సాలిడ్ ఫుడ్ తీసుకున్నాక తినాలి.

టీ.. ఉదయాన్నే టీ తాగితే అంత మంచిది కాదు. మీరు ఉదయాన్నే టీ తాగితే పొట్టలో యాసిడ్స్ పెరుగుతాయి. ఇది బ్లడ్‌లో చక్కెర స్థాయిలను పెంచి గుండెల్లో మంటని, నొప్పి, మలబద్ధకం వంటి సమస్యల్ని తీసుకొస్తుంది. కాబట్టి, ఉదయాన్నే టీ తాగడం అంత మంచిది కాదు. ఏం తినాలంటే.. ఇప్పటివరకూ ఏం తినకూడదో చూశాం. ఇప్పుడు ఏం తినాలంటే ఫైబర్, పోషకాలు ఎక్కువగా ఉండే ఫుడ్స్ తినాలి.


# క్యాబేజి ఇలా తీసుకుంటే బాడీలోని కొలెస్ట్రాల్ కరుగుతుందట..



క్యాబేజీ తింటే ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిని తినడం వల్ల బరువు తగ్గడం నుంచి అనేక సమస్యలు దూరమవుతున్నాయి. వీటిలోని విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఈ క్యాబేజీని తింటే బరువు తగ్గుతారని చెబుతున్నారు నిపుణులు.

పోషకాలు.. క్యాబేజీ, కాలీ ఫ్లవర్, బ్రకోలీ వంటి కూరగాయల్లో పోషకాలు ఉన్నాయి. వీటిలో..ప్రోటీన్స్, కాల్షియం, ఐరన్, విటమిన్ సి, విటమిన్ ఎ, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి చాలా మంచిది.

అధిక బరువు..బరువు ఎక్కువగా ఉన్నవారు.. బరువు తగ్గాలంటే డైట్ చేంజ్ చేయడం వర్కౌట్ వంటివి చేయాలి. కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండడం వల్ల బరువు పెరుగుతుంటారు. అయితే, ఇలాంటప్పుడు మనం కొన్ని ఫుడ్స్ తింటే కొలెస్ట్రాల్‌ని కరిగించడం ఈజీ అవుతుంది. అందులో క్యాబేజీ కూడా ఒకటి. చలికాలంలో సాధారణ పనులు చేయడమే చాలా కష్టమైన పని.



కానీ, క్యాబేజీ, బ్రకోలీ వంటి తీసుకుంటే బరువు తగ్గుతారు.

ఇమ్యూనిటీ.. మనకి ఎలాంటి హెల్త్ ప్రాబ్లమ్స్ రాకుండా ఉండాలంటే ఇమ్యూనిటీ బలంగా ఉండాలి. క్యాబేజీ, బ్రకోలీ, పాలకూర, కాలీఫ్లవర్ తీసుకుంటే ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. దీని వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి.

కొలెస్ట్రాల్ కరగడం.. క్యాబేజీ, బ్రకోలీ, కాలీ ఫ్లవర్‌లో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఈ ఫైబర్ త్వరగా కరిగే ఫైబర్. ఇవి బాడీలోని చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో హెల్ప్ చేస్తుంది. ముఖ్యంగా బెల్లీ ఫ్యాట్‌ని తగ్గిస్తుంది. దీని ద్వారా





ట్యాక్సిన్స్ కూడా బయటకు పంపడంలో సాయపడుతుంది.


దృష్టి సమస్యలు దూరం.. కంటి చూపుని దూరం చేయడంలో ఆకుకూరలు కీ రోల్ పోషిస్తాయి. బ్రకోలీ, క్యాబేజీలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇవి దృష్టి సమస్యల్ని దూరం చేస్తుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

ఎలా తీసుకోవాలి.. క్యాబేజీ, బ్రకోలీని రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. వీటిని జ్యూస్, స్మూతీలా తీసుకోవాలి. దీని వల్ల పొట్టలోని కొవ్వు కరుగుతుంది. రుచిగా ఉండాలంటే నిమ్మరసం, పచ్చి పాలకూర, జీలకర్ర పొడిని కూడా కలపొచ్చు.

# మినీ మీల్ డైట్‌తో సులభంగా బరువు తగ్గొచ్చు..!



ఈ రోజుల్లో ఎక్కువమంది ఎదుర్కొనే సమస్య.. అధిక బరువు. ఆరోగ్యం, అందం.. కారణం ఏదైనా గానీ చాలామంది బరువు తగ్గడానికి ఎంతో ప్రయత్నిస్తూ ఉంటారు. అయితే, బరువు తగ్గాలని కఠినమైన డైట్‌లు, రుచి లేని ఆహారం తింటూ ఉంటారు. కొంతమంది ఈ ఆహారం తినలేక.. బరువు తగ్గడం అన్న మాటే వదిలేస్తారు. వెయిట్ లాస్ అంటే.. టేస్టీ ఫుడ్‌ను దూరం పెట్టడం కాదు. మినీ మీల్ అనే కాన్సెప్ట్ మీరు టార్గెట్ రీచ్ అవ్వడానికి సహాయపడుతుంది. మీరు రూచికరంగా తింటూనే.. ఎఫెక్టివ్‌గా బరువు తగ్గుతారు. మీనీ మీల్స్‌లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇవి వండటం కూడా ఈజీ, మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. మీరు బరువు తగ్గడానికి సహాయపడే..









వెజిటబల్ ఉప్మా..

వెజిటబుల్ ఉప్మా క్యాలరీ-కాన్షియస్ మినీ మీల్, ఇది మీ వెయిట్‌లాస్ జర్నీకి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. దీనిలో కూరగాయలు ఎక్కువగా ఉంటాయి. ఇదీ తీసుకుంటే మన శరీరానికి విటమిన్ ఎ, విటమిన్ సి, బీటా-కెరోటిన్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా అందుతాయి. వెజిటబల్ ఉప్మా.. మధ్యాహ్నం పూట మీ ఆకలి బాధలకు గుడ్ బై చెప్తుంది. మీరు ఫిట్‌గా ఉండటానికి అవసరమైన అన్ని పోషకాలూ.. దీనిలో ఉంటాయి. ఇది క్యాలరీలను ఈజీగా బర్న్ చేస్తుంది. మీ శరీరం నుంచి కొవ్వును తొలగిస్తుంది. మీ బ్రేక్‌పాస్ట్‌లో ఇది తీసుకుంటే.. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఇది వండటం కూడా సులభమే.

టోస్ట్, ఆమ్లెట్.. వెయిట్ లాస్ డిష్‌లో ఎగ్ లేకుండా ఎలా ఉంటుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే.. మీ ఆమ్లెట్‌ను హెూల్‌గ్రెయిన్ టోస్ట్‌తో జత చేయండి. అంతేకాదు, ఆమ్లెట్‌లో కూరగాయల ముక్కలు ఎక్కువ ఉండేలా చూసుకోండి. గుడ్డు.. ప్రొటీన్ స్టోర్ హౌస్. ప్రొటీన్ మీ కడుపును నిండుగా ఉంచుతుంది, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాదు ఆమ్లెట్‌లోని కూరగాయలు.. శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. మీ మినీ మీల్‌లో టోస్ట్, ఆమ్లెట్ చేర్చుకుంటే.. త్వరగా బరువు తగ్గుతారు.

పెసర మొలకలు.. బరువు తగ్గడానికి.. పెసరలు ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. మీరు బరువు తగ్గాలనుకుంటే.. రోజు ఓ కప్పు మొలకెత్తిన పెసరలు తినండి. పెసర్లలో ప్రొటీన్, ఫైబర్ అధికంగా ఉంటుంది. రోజూ మీ డైట్ పెసర్లు చేర్చుకుంటే.. శరీరంలో కొలెస్ట్రాల్ కరుగుతుంది, రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. పెసర మొలకల్లో.. మల్టీవిటమిన్లు, ఎంజైమ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. పెసర అట్టు అంటే.. ఇష్టం ఉండని వాళ్లు ఎవరుంటారు చెప్పండి. మీరు టేస్టీ.. టేస్టీ పెసర దోశ తింటూనే, ఈజీగా బరువు తగ్గొచ్చు. ప్రొటీన్లతో నిండి ఉన్న పెసర పప్పును ఆహారంలో చేర్చుకోవడం వల్ల జీర్ణ శక్తి మెరుగుపడుతుంది. ఫైబర్‌తో పాటు పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ బి6.. వంటి పోషకాలు కూడా పుష్కలంగా లభిస్తాయి.

# ఈ నూనెలతో మసాజ్ చేస్తే.. అందం చెక్కు చెదరదు

ప్రకాశవంతమైన చర్మంతో.. ఎలాంటి మచ్చలు లేకుండా మెరిసిపోవాలని ప్రతి అమ్మాయి కోరుకుంటుంది. అందంగా కనిపించడం కోసం.. ఇంట్లో పాటించే చిట్కాలతో పాటు పార్లర్‌లో ఫేషియల్స్, క్లెన్సింగ్, బ్లీచింగ్ వంటి చేయించుకుంటూ ఉంటారు. హెల్తీ ఫుడ్ కూడా తింటూ ఉంటారు. మన సౌందర్యాన్ని పెంపొందించడానికి, చర్మ కాంతిని పెంచడానికి.. కొన్ని సహజ నూనెలు కూడా సహాయపడతాయి. వీటితో ముఖానికి మసాజ్ చేస్తే.. గ్లోయింగ్ స్కిన్ సొంతం చేసుకోవచ్చని నిపుణులు అంటున్నారు.



చందనం నూనె.. చందనం నూనెతో ముఖంపై ఏర్పడిన ముడతలు, గీతలను తొలగించుకోవచ్చు. అలాగే చందనంలో ఉన్న పోషకాలు చర్మాన్ని మృదువుగా మారుస్తాయి. దీన్ని కేవలం చర్మానికే కాకుండా జుట్టుకి కూడా రాసుకోవచ్చు. ఫలితంగా వెంట్రుకలు మృదువుగా మారడంతో పాటు నల్లగా నిగనిగలాడతాయి.

మునగ నూనె.. మునగ నూనెలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి చర్మం నవయవ్వనంగా, ఆరోగ్యంగా కనిపించేలా చేస్తాయి. అలాగే ఇందులోని విటమిన్ 'సి' కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసి చర్మం ముడతలు పడకుండా సంరక్షిస్తుంది. దీంతో నవయవ్వనంగా మెరిసిపోవచ్చు. మునగ నూనెలో విటమిన్ సి, ఇ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి చర్మంపై ఉండే మచ్చలు పూర్తిగా తొలగిపోయేలా చేస్తాయి. మీరు మొటిమల మచ్చల కారణంగా ఇబ్బంది పడుతుంటే.. రోజూ మునగ నూనెతో ముఖానికి మసాజ్ చేస్తే చాలు.

బాదం నూనె.. స్నానం చేయడానికి ముందు శరీరానికి బాదం నూనె రాసుకొని బాగా మసాజ్ చేసుకోండి. ఇందులోని పోషకాలు చర్మానికి తేమనందిస్తాయి. చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు ఇబ్బంది పెట్టే వారికి బాదం నూనె మేలు చేస్తుంది. ఇందులోని పోషకాలు యాంటీ ఏజింగ్ కారకాలుగా పనిచేస్తాయి. దీన్ని తరచూ రాసుకోవడం వల్ల ముడతలు కూడా మాయమవుతాయి. దీన్ని చర్మానికి నలుగులా రాసుకుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం తాజాగా మారుతుంది.

అవిసె నూనె.. అవిసె నూనె.. చర్మానికి తేమ అందించి తాజాగా మెరిసిపోయేలా చేస్తుంది. తరచూ ఎండలో తిరిగేవారి చర్మం టాన్ పట్టి నిర్జీవంగా కనిపిస్తుంది. వీరు ఉలవపిండిలో కాస్త అవిసెనూనె కలిపి ఒంటికి పట్టించి నలుగు పెట్టండి. రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. టాన్ తగ్గి ఒంటి ఛాయ మెరుగుపడుతుంది. మీకు డార్క్ సర్కిల్స్ ఉంటే.. అవిసె నూనె తీసుకుని కళ్ల చుట్టూ అప్లై చేయండి. సమస్య పరిష్కారం అవుతుంది.




# సమంతకు నిడుమోరు గృహంలోకి ఆహ్వానం

## ఎమోషనల్ పోస్ట్ పంచుకున్న రాజ్ సోదరి శీతల్


అగ్ర కథానాయిక సమంత, దర్శకుడు రాజ్ నిడిమోరు జంటకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇక డిసెంబర్ 2న సమంతకు అత్త వారింట్లో గ్రాండ్ వెల్‌కమ్ లభించింది. ఈ మేరకు రాజ్ సోదరి శీతల్ ఈ జంటకు విషెస్ చెబుతూ ఒక ఎమోషనల్ నోట్ పంచుకున్నారు. నిడిమోరు ఫ్యామిలీలోకి సమంతను ఆహ్వానిస్తూ ఎప్పుడూ ఆమెకు అండగా ఉంటానని అన్నారు. ప్రస్తుతం ఈ ఫ్యామిలీ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఆనందంతో మాటలు రావడం లేదు. గొప్ప భక్తుడు ఆర్తితో నిండిన హృదయంతో శివలింగాన్ని ఆలింగనం చేసుకుంటే ఎంత ఆనందంగా ఉంటాడో ఈరోజు నేను అలా ఉన్నాను. ఆనందబాష్పాలతో నా హృదయం ఉప్పొంగుతోంది. నేడు మా కుటుంబం పరిపూర్ణమైంది. సమంత- రాజ్ ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ముందుకుసాగుతుండడం చూసి మాకెంతో గర్వంగా ఉంది. ఒకరిపై ఒకరికి గౌరవం, నిజాయతీతో రెండు హృదయాలు ఒకే మార్గాన్ని ఎంచుకున్నప్పుడు వారి జీవితం ప్రశాంతతో నిండిపోతుంది. మేము వీరికి ఎప్పుడూ






# దురంధర్ మూవీపై సద్దుమణిగిన వివాదం

బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ హీరోగా రాబోతున్న తాజా చిత్రం 'ధురంధర్' పై తలెత్తిన వివాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ సినిమా కథకు, అమరుడైన మేజర్ మోహిత్ శర్మ జీవితానికి ఎటువంటి సంబంధం లేదని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ స్పష్టం చేసింది. మేజర్ మోహిత్ శర్మ జీవిత చరిత్ర ఆధారంగా తమ అనుమతి లేకుండా ఈ సినిమాను తెరకెక్కించారంటూ ఆయన తల్లిదండ్రులు కొద్ది రోజుల క్రితం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మీడియాతో పాటు, సోషల్ మీడియాలోనూ ఈ సినిమా మేజర్ మోహిత్ శర్మ జీవితాధారంగానే తెరకెక్కిందన్న చర్చ జరిగిందని, దీనిపై చిత్ర బృందం తమను సంప్రదించడం గానీ, స్పందించడం గానీ చేయలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కారణంగా, సినిమాను తమకు ప్రత్యేకంగా చూపించాలని, అప్పటివరకు విడుదలను నిలిపివేయాలని వారు కోర్టును అభ్యర్థించారు. దీంతో ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ సినిమాను పునః పరిశీలించింది. పునః పరిశీలన అనంతరం 'ధురంధర్' చిత్రం కేవలం ఒక కాల్పనిక కథ అని, ఇది మేజర్ మోహిత్ శర్మ జీవితాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించబడలేదని కోర్టుకు నివేదించింది. దీంతో ఈ సినిమాపై ఉన్న వివాదం తాత్కాలికంగా సద్దుమణిగినట్లు అయింది.



# ఐటమ్ సాంగ్‌లతో పూజ అదుర్స్

అల్లు అర్జున్-అట్లీ సినిమాలో ఛాన్స్ వచ్చినట్లు ప్రచారం

తెలుగు సినీ పరిశ్రమలో ఒకప్పుడు టాప్ హీరోలందరి సరసన వరుసగా నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పూజా హెగ్డే, గత కొన్నేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఆమె నటించిన కొన్ని పెద్ద సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోయినా స్టార్ ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదు. గ్లామర్, డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ లాంటి అంశాల్లో పూజాతో సరితూగే వారు లేరని చెప్పాలి. అల్లు అర్జున్, మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్ వంటి అగ్రనటులతో నటించటం ఆమె కెరీర్‌కే ప్రత్యేక గుర్తింపునిచ్చింది వరుస ఫ్లాప్‌ల వల్ల లీడ్ రోల్స్ తగ్గినా, పూజా మాత్రం వెనక్కి తగ్గలేదు. హీరోయిన్‌గా కాకపోయినా, స్పెషల్ సాంగ్స్, స్పెషల్ రోల్స్ చేసుకుంటూ తన స్టార్ ప్రెజెన్స్‌ను కొనసాగించాలని నిర్ణయించుకుంది. 'కూలీ' సినిమాలో 'మౌనిక' సాంగ్ విజయంతో పూజా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె డాన్స్, లుక్స్, గ్లామర్ ఆ పాటను దక్షిణాది వ్యాప్తంగా వైరల్ చేశాయి. ఈ సాంగ్ హిట్ తర్వాత పూజాకు స్పెషల్ సాంగ్ ఆఫర్లు వరుసగా వస్తున్నాయి. ఇండస్ట్రీ టాక్ ప్రకారం, అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ ప్రాజెక్ట్‌లోని ప్రత్యేక గీతం కోసం పూజా హెగ్డేను ఫైనల్ చేసినట్లు సమాచారం. ఈ సాంగ్ కోసం ఆమెకు రూ.5 కోట్లు పారితోషికం ఆఫర్ చేసినట్లు టాలీవుడ్ సర్కిల్స్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఒక ఐటెమ్ సాంగ్‌కి ఇది అరుదైన భారీ రేమ్యునరేషన్. ఇది పూజా మార్కెట్ ఇంకా బలంగానే ఉందని మరోసారి నిరూపిస్తోంది. సినిమా అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియాలో మాత్రం పూజా హాట్ ఫేవరెట్. 2010లో మిస్ ఇండియా పోటీలో రెండోస్థానం సాధించి గ్లామర్ రంగంలోకి అడుగుపెట్టిన పూజా హెగ్డే 2012లో తమిళం 'ముగమూడి' ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. 2014లో వరుణ్ తేజ్ సరసన 'ముకుంద' తో టాలీవుడ్‌కి పరిచయం కాగా, ఆ తర్వాత 'ఒక లైలా కోసం', బాలీవుడ్‌లో 'మోహెంజో దారో' వంటి సినిమాలతో ప్రయాణం కొనసాగించింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలకంటే స్పెషల్ సాంగ్‌లపైనే దృష్టి పెడుతుంది. స్పెషల్ సాంగ్‌లతో తన మార్కెట్‌ను తిరిగి పదిలం చేసుకుంటున్న పూజా, త్వరలోనే మళ్లీ స్టార్ హీరోల సరసన హీరోయిన్‌గా కనిపించే అవకాశాలు బలంగా ఉన్నాయని టాక్.

# వర్కింగ్ అవర్స్‌తో సినిమా నడవదు

**ఔట్‌పుట్ రావాలంటే..సమిష్టిగా పనిచేయాల్సిందే**

**తాజాగా నటులు రానా, దుల్కర్ సల్మాన్ వ్యాఖ్యలు**

బాలీవుడ్ స్టార్ నటి దీపికా పదుకొణెళి ఇటీవల వర్కింగ్ అవర్స్‌పై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. రోజుకు ఎనిమిది గంటల పని చాలు..అతిగా వర్క్ చేయడం ఆరోగ్యానికి మంచిది కాదు అని ఆమె చెప్పిన మాటలు హాట్ టాపిక్ అయ్యాయి. ఈ వ్యాఖ్యల కారణంగా ఆమెను 'స్పిరిట్', 'కల్కి 2' ప్రాజెక్టుల నుంచి తప్పించేశారని వచ్చిన వార్తలు మరింత వివాదాన్ని రేకెత్తించాయి. జీవితం-పని మధ్య బ్యాలెన్స్ చాలా అవసరం అని దీపిక చెప్పిన మాటలకి పలువురు సెలబ్రిటీలు ఆమెకు మద్దతు తెలిపారు. మనసు, శరీరం ఒత్తిడిలో ఉన్నప్పుడు మంచి అవుట్‌పుట్ సాధ్యం కాదని కూడా ఆమె స్పష్టం చేశారు.

అయితే ఈ వివాదంపై నటుడు దగ్గుబాటి రానా తాజాగా స్పందించారు. సినిమా ఇండస్ట్రీ సాధారణ ఉద్యోగం కాదు. నటన ఒక లైఫ్‌స్టైల్. ఎనిమిది గంటలు కూర్చొని అద్భుతమైన అవుట్‌పుట్ ఇచ్చే ఫీల్డ్ ఇది కాదని రానా వెల్లడించారు. ఒక మంచి సీన్ రావాలంటే కెమెరా నుంచి లైటింగ్ వరకు, నటీనటులు నుంచి టెక్నీషియన్ల వరకూ అందరూ సమయం పట్టించుకోకుండా అంకితభావంతో పని చేస్తారని ఆయన అన్నారు. ఇక్కడ 8 గంటల రూల్ ప్రాక్టికల్‌గా చాలా కష్టం అని స్పష్టం చేశారు. నటుడు దుల్కర్ సల్మాన్ కూడా ఈ విషయంపై తన అభిప్రాయం వ్యక్తం చేశారు. వివిధ పరిశ్రమలలో వర్క్ మోడల్ ఒక్కో రకంగా ఉంటుంది. తెలుగులో మహానటి చేస్తున్నప్పుడు కొన్నిసార్లు సాయంత్రం ఆరు గంటలకే షూటింగ్ అయిపోయేది. తమిళంలో పరిస్థితి కొంచెం వేరుగా ఉంటుంది.

ఆదివారాలు కూడా సెలవు ఇస్తారు. ఒక రోజు అతిగా పనిచేయడం కంటే, రోజూ కొంచెం అదనంగా పనిచేయడం బెస్ట్ అని దుల్కర్ స్పష్టం చేశారు. ఇండస్ట్రీ ధోరణి, ప్రాజెక్ట్ డిమాండ్స్ మీద వర్కింగ్ అవర్స్ ఆధారపడి ఉంటాయి అని ఆయన స్పష్టం చేశారు.

మలయాళంలో షూటింగ్ ప్రారంభించిన తర్వాత ఎప్పుడు పూర్తి చేస్తారో కూడా తెలియదు.. ఇక తమిళంలో ఈ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఒక రోజు అదనపు షూటింగ్ కంటే.. రోజూ కొన్ని గంటలు అదనంగా పనిచేయడం సులువే కదా' అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీపికా పదుకొణెళి వ్యాఖ్యలపై రానా,దుల్కర్ స్పందించడంతో సినీ పరిశ్రమలో వర్కింగ్ అవర్స్‌పై చర్చ మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది.



# ప్రియాంక చోప్రాకు కల్కిలో ఆఫర్?




ప్రపంచవ్యాప్తంగా స్టార్‌డమ్ సంపాదించిన గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రాకు తెలుగు ప్రేక్షకులలోను ప్రత్యేక గుర్తింపు ఉంది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తనదైన ముద్ర వేసుకున్న ఆమె మహేష్ బాబు- ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం వారణాసిలో మందాకిని అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈవెంట్‌లో ప్రియాంక తన లుక్‌తో ఆకట్టుకుంది. అయితే ఒకవైపు వారణాసి చిత్రం చేస్తున్న ప్రియాంక చోప్రా ఇప్పుడు మరో తెలుగు సినిమాకి సైన్ చేసిందని అంటున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న కల్కి 2 కోసం ఆమెని సంప్రదించగా దానికి ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. కల్కి తొలి పార్ట్‌లో నటించిన దీపికా పదుకొణెళి పలు కారణాల వలన తప్పుకోవడంతో ఆ స్థానంలో ప్రియాంకని తీసుకుంటున్నట్టు టాక్.సీక్వెల్‌లో కమల్ హాసన్ విలన్‌గా కనిపించి తన నటనతో ప్రేక్షకుల మైండ్ బ్లాక్ చేయనున్నాడు. సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి ప్రియాంక ఇందులో నటించనుందని వస్తున్న వార్తలలో నిజం ఎంత ఉందనేది తెలియాల్సి ఉంది. 2000లో మిస్ వరల్డ్‌గా కిరీటాన్ని గెలుచుకున్న ప్రియాంక, తర్వాత హిందీ చిత్రాల్లో
వరుస విజయాలు సాధించారు. ఫ్యాషన్ చిత్రంతో జాతీయ ఉత్తమ నటి అవార్డును గెలుచుకుని దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందారు. ఆ తర్వాత హాలీవుడ్‌లో క్వాంటికో, బేవాచ్, సిటాడెల్ వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించారు. రామ్ చరణ్‌తో కలిసి ఆమె నటించిన జంజీర్ రీమేక్‌తో టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలయ్యారు. ఆ చిత్రం తెలుగులో తుఫాన్‌గా విడుదలైంది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.